ABINAND GRAND
HOTELS & RESORTS
Plot No.11, Shiva Ganga Colony,
Opp. Big Bazaar, L.B. Nagar,
Hyderabad - 500 068.
Ph:040-24039994, 24039995, 24039996
www.abinandgrand.com

నేటి కేసరి
NETI KESARI TELUGU DAILY
తెలుగు దినపత్రిక
Click Here
E- Paper

శుక్రవారం 14 - 02 - 2025 | హైదరాబాద్ | సంపుటి: 16 | సంచిక: 15 | పేజీలు : 12 | 3 | వెల : 2/-

# హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయి..




హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి

మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వ కారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని ఇవాళ (గురువారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు

2లో

## సభలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ - నేటి కేసరి ప్రతినిధి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆదాయపు పన్ను బిల్లును గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు.. పన్ను నిబంధనలను క్రమబద్ధీకరిస్తోంది. అలాగే అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక విధానాలకు అనుగుణంగా కొత్త నిబంధనలు ప్రవేశపెట్టవచ్చు. పన్నుల వ్యవస్థను ఆధునీకరించడంతోపాటు సరళీకృతం చేయడానికి ప్రభుత్వం విస్తృత ప్రయత్నాల్లో భాగంగా ఈ బిల్లును తీసుకువచ్చింది. ఇక ఈ కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం1961 స్థానంలో తీసుకు వస్తున్నారు. ఈ ఆదాయపు పన్ను బిల్లు 2025లో 536 సెక్షన్లు ఉంటాయి. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం -1961లోని 298 సెక్షన్ల కంటే ఇవి అధికం. అయితే ప్రస్తుత చట్టంలో 14 షెడ్యూల్స్‌ను కలిగి ఉంది. ఇవి కొత్త బిల్లులో 16కి పెరగనుంది. అలాగే ప్రతిపాదిత చట్టంలో మునుపటి సంవత్సరం పదాన్ని పన్ను సంవత్సరంగా పరిగణిస్తారు. అలాగే అసెస్‌మెంట్ ఇయర్ అనే భావన కూడా తొలగించబడింది. 2024 బడ్జెట్ ప్రసంగంలో

2లో

## మేడారంలో కొనసాగుతున్న మినీజాతర

2

## కెసిఆర్ ఆధ్యక్షతన 19న పార్టీ విస్తృత స్థాయి సమావేశం ..

హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 19న పార్టీ అధినేత కె. చంద్రశేఖరరావు అధ్యక్షతన జరగనుంది. తెలంగాణ భవన్‌లో జరిగే సమావేశంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ నేపథ్యంలోనే విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. సమావేశ నిర్వహణకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఆయన ఆదేశాలు జారీ చేశారు. సిల్వర్ జూబ్లీ వేడుకలతో

2లో



## లోపాయికారీ ఒప్పందం లేదు.. దాపరికం లేదు..



హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందం లేదని మాజీ ఎంపీ బి. వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ఓటరు నమోదు కార్యక్రమంలో తాము పాల్గొన లేదన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు తము దూరంగా ఉన్నామని వివరించారు. అదీకాక ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో

2లో

## రుణం కట్టలేదని.. ఇంత దారుణమా..: కేటీఆర్



హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియాఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో కామెంట్స్ చేశారు. అన్నదాత రుణం కట్టలేదని బ్యాంక్ సిబ్బంది అతని పట్ల దారుణంగా వ్యవహరించారని.. రుణం కట్టలేదని.. ఇంత దారుణమా.. అంటూ కేటీఆర్ మండిపడ్డారు. నాటి కాంగ్రెస్ పాలనలో.. అన్నదాతలు అప్పు కట్టలేదని.. ఆడబిడ్డల పుస్తెలు లాక్కెళ్లే దుస్థితి అని.. ఇప్పుడు రైతుల ఇళ్ల దర్వాజాలు, కరెంట్ మోటర్లు, స్టార్టర్లు తీసుకెళ్లే దైన్యస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. మళ్లీ ఆనాటి దృశ్యాలు కళ్లముందుకు తెచ్చిందని కేటీఆర్ అన్నారు. కష్టాల్లో ఉన్న పాడి రైతు లోన్ కట్టలేదని.. ఏకంగా ఆ ఇంటికి ఉన్న గేటును బ్యాంక్ సిబ్బంది ఎత్తుకెళ్లారని.. మరి రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని.. మాటతప్పిన ముఖ్యమంత్రిపై చర్య తీసుకునే ధైర్యముందా అని ప్రశ్నించారు. రుణం తీర్చలేదని రైతుపై చూపిన ప్రతాపాన్ని.. రుణమాఫీ చేయని సీఎం రేవంత్ రెడ్డిపై చూపించగలరా.. అని అన్నారు. పేద రైతుకు ఒక న్యాయం.. పదవిలో ఉన్న వారికి మరో

2లో

## నాంపల్లి కోర్టులో మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి

అక్కినేని కుటుంబం వేసిన పరువు నష్టం కేసు నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ గురువారం నాంపల్లి కోర్టులో హాజరయ్యారు. గతంలో అక్కినేని కుటుంబంపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై విచారణ భాగంగా ఆమె కోర్టుకు వచ్చారు. విచారణ సందర్భంగా సురేఖ న్యాయవాది తమ

2లో

## మోహన్‌బాబుకు సుప్రీం కోర్టులో ఊరట

జర్నలిస్టుపై దాడి కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విచారణ జరిపిన ధర్మాసనం ఈ మేరకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

2



నేటికేసరి



## నాంపల్లి కోర్టులో మంత్రి కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

వాదన వినిపించారు.. అనంతరం కేసు విచారణను ఈ నెల 27వ తేదికి న్యాయమూర్తి వాయిదా వేశారు.ఇది ఇలా ఉంటే గతంలో స్టార్ హీరోయిన్ సమంతతో పాటు అక్కినేని కుటుంబంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఆమె చేసిన వ్యాఖ్యలను ఇండస్ట్రీ మొత్తం తప్పు పట్టింది. మరో వైపు నాగార్జున ఈ వ్యాఖ్యలను చాలా సీరియస్‌గా తీసుకున్నాడు. నాంపల్లి కోర్టులో కొండా సురేఖపై క్రిమినల్ పరువు నష్టం కేసు వేశాడు.తన కుటుంబ ప్రతిష్ఠను దిగజార్చేందుకే కొండా సురేఖ నిరాధార ఆరోపణలు చేశారని నాగార్జున తన పిటిషన్‌లో పేర్కొన్నారు. సురేఖ క్షమాపణ చెప్పినా, తనపై వేసిన కేసును వెనక్కి తీసుకునే ఉద్దేశం లేదని అప్పుడే బల్ల గుద్ది చెప్పాడు. అంతేకాకుండా.. కొండా సురేఖపై రూ. 100 కోట్ల పరువు నష్టం దావా వేశారు.. దీనిపైనే నేడు విచారణ జరిగింది.

## కెసిఆర్ ఆధ్యక్షతన 19న పార్టీ విస్తృత స్థాయి సమావేశం

మొదటిపేజీ తరువాయి

పాటు, బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం, అనుబంధ విభాగాల ఏర్పాటు వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. అంతేకాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలపై కూడా చర్చించే అవకాశం ఉంది.

## లోపాయికారీ ఒప్పందం లేదు..

మొదటిపేజీ తరువాయి

తప్పిదాలున్నాయని ఆయన పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో సైతం బీఆర్ఎస్ పార్టీ పోటీ చేయని సందర్భాలున్నాయని గుర్తు చేశారు.దేశంలో జనాభా లెక్కింపు కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని మోదీ సర్కార్‌ను ఆయన డిమాండ్ చేశారు. కుల గణన నుంచి తప్పించుకోవటానికే ప్రధాని నరేంద్ర మోదీ.. జన గణన చేయటం లేదని ఆరోపించారు. డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు నుంచి తప్పించుకోవాలని కేంద్రం చూస్తోందని విమర్శించారు. డీ లిమిటేషన్ జరిగితే.. తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.2026లో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని విభజన చట్టంలో స్పష్టంగా ఉందన్నారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కోవిడ్ వలన వాయిదా పడ్డాయని గుర్తు చేశారు. జనాభా లెక్కల కోసం రూ.8 వేల కోట్లు అవసరం ఉంటే.. కేంద్ర బడ్జెట్‌లో కేవలం రూ. 574 మాత్రమే కేటాయించారని మండిపడ్డారు. గుడ్డి ఎద్దు చేనులో పడినట్లు.. మోదీ పాలన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2011లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని.. పేదలకు రేషన్ ఇవ్వటం ఇష్టం లేక పోవడం వల్లే జనాభా లెక్కలకు వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు.జనాభా లెక్కింపు జరిపితే కొత్తగా 10 కోట్ల మందికి నూతన రేషన్ కార్డులు వస్తాయని బీఆర్ఎస్ ఎంపీ బి. వినోద్ కుమార్ వివరించారు. మరోవైపు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైందన్నారు. దీంతో పార్టీలోని నేతలంతా నిరాశ, నిస్పృహలో ఉన్నామని మాజీ ఎంపీ బి. వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ఉన్న మాటే చెప్తున్నాను. దీనిలో దాపరికం ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు.

## మోహన్‌బాబుకు సుప్రీం కోర్టులో ఊరట

న్యూఢిల్లీ - నేటి కేసరి ప్రతినిధి

సినీ నటుడు, దర్శక, నిర్మాత.. డైలాగ్ కింగ్ మోహన్‌బాబుకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. జర్నలిస్టు పై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన సుప్రీంకోర్టులో ఫిటీషన్ వేశారు. దీనిపై గురువారం విచారణ జరిపిన న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసును జస్టిస్ సుదాంశ్ దులియా ధర్మాసనం విచారణ జరిపింది. గత విచారణ సందర్భంగా మోహన్‌బాబుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు తెలంగాణ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా జర్నలిస్ట్‌పై జరిగిన దాడికి తాను బహిరంగంగా క్షమాపణ చెప్పానని.. నష్ట పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానని మోహన్ బాబు ధర్మాసనానికి చెప్పారు.

## సభలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

మొదటిపేజీ తరువాయి

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను చట్టం మారుస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో 1961 నాటి ఆదాయపు పన్ను చట్టాన్ని సమీక్షిస్తామని చెప్పారు. అయితే జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైనాయి. అవి ఫిబ్రవరి 13వ తేదీతో ముగిశాయి. అంటే నేటితో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. ఇక రెండో విడత బడ్జెట సమావేశాలు..మార్చి 10న ప్రారంభమై.. ఏప్రిల్ 4వ తేదీ వరకు కొనసాగనున్న సంగతి తెలిసిందే.ద

## మేడారంలో కొనసాగుతున్న మినీజాతర

ములుగు జిల్లా: - నేటి కేసరి ప్రతినిధి

మేడారంలో మినీజాతర కొనసాగుతోంది. బుధవారం రాత్రి పూజారులు సమ్మక్క పూజ మందిరం నుంచి పసుపు, కుంకుమ, నైవేద్యం తీసుకువచ్చి సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఆదివాసీల నృత్యాలు, డోలు వాయిద్యాలతో మేడారం మారు మ్రోగింది. తాడ్వాయి మండలం, మేడారంలో వనదేవతలు సమ్మక్క- సారలమ్మల మినీ జాతర బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. నాలుగు రోజులపాటు జరిగే ఈ వేడకలో భాగంగా తొలిరోజు ప్రధాన ఘట్టంగా మండమెలిగె కార్యక్రమాన్ని పూజారులు నిర్వహించారు. తెల్లవారుజామున గంగా స్నానాలు ఆచరించారు. అనంతరం మేడారంలోని సమ్మక్క మందిరం, కన్నెపల్లిలోని సారలమ్మల మందిరాన్ని మహిళలు శుద్ధి చేసి తల్లుల ఆది స్థానాలను ఆలుకుపూతలు చేసి ముగ్గులు వేశారు.వనదేవతల అంతర్గత మందిరాల్లో సమ్మక్కకు సిద్దబోయిన వంశీయులు, సారలమ్మకు కాక వంశీయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా గ్రామంలోని దేవతలను పూజించారు. దీప దూప నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డోలు వాయిద్యాల నడుమ గ్రామానికి నాలుగు వైపులా ద్వార స్తంభాలు ఏర్పాటు చేసి దిష్ఠి తోరణాలు కట్టారు. ఈ క్రమంలో వనదేవతల గుడుల్లో మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. ఆనవాయితీలో భాగంగా చర్ప వంశీయులు దివంగత మాజీ ఎమ్మెల్యే చర్ప భోజరావు కుటుంబ సభ్యులు సహా ఊరట్టం గ్రామం నుంచి డోలు వాయిద్యాల నడుమ సెలపెయ్యను గద్దెల వద్దకు తీసుకొచ్చి సమ్మక్క, సారలమ్మ పూజారులకు అందజేశారు. అనంతరం సాయంత్రం ఇలవేల్పులను ఘనంగా తమ తమ మందిరాలకు చేర్చారు. డోలు వాయిద్యాలు, కొమ్ము శబ్దాల నడుమ మహిళలు నీళ్లు ఆరబోస్తుండగా వడ్డెలు (పూజారులు) గద్దెల వద్దకు చేరుకొని జాగారం చేశారు.గురువారం ఉదయం సూర్యోదయానికి ముందు పూజారులు వనదేవతల మందిరాలకు చేరుకొని తల్లులకు శనివారం వరకు అంతర్గత పూజాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. ఇక మినీ జాతర ప్రారంభమైన నేపథ్యంలో మేడారానికి భక్తులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. మండమెలిగె పండుగ సందర్భంగా తల్లుల గద్దెలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తొలిరోజు సుమారు 2.5 లక్షల మంది మేడారం చేరుకున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. వేసవికాలం రాకముందే గోదావరి నదిలో నీటి ప్రవాహం పూర్తిగా అడుగంటింది. మంచిర్యాలలో గోదావరి ఒడ్డున సమ్మక్క-సారలమ్మ మినీ జాతర బుధవారం నుంచి ప్రారంభమైంది.

## హైడ్రాపై దుష్ప్రచారం చేస్తే చర్యలు..

హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి

నగరం, శివారు ప్రాంతాల్లో జరుగుతున్న కూల్చివేతలన్నింటితో హైడ్రాకు సంబంధం లేదని కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. బుధవారం మూసీ నది వెంట జరిగిన కూల్చివేతలు హైడ్రా చేపట్టినట్టు దుష్ప్రచారం చేశారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూసీతో హైడ్రాకు సంబంధం లేదని, ఉద్దేశపూర్వకంగా హైడ్రాపై దుష్ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# డిఫాల్ట్ డబ్బులను మార్చి 31లోగా మిల్లర్లు చెల్లించాలి..

### దించుకున్న ధాన్యానికి 10% బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాల్సిందే..

### ఈ అవకాశాన్ని మిల్లర్లు సద్వినియోగం చేసుకోవాలి..జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా..



నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13 :

డిఫాల్ట్ డబ్బులను మార్చి 31 లోగా మిల్లర్లు చెల్లించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి ఎస్ లతా ఆదేశించారు. ఈ నిబంధనను మిల్లర్లు కచ్చితంగా పాటించాల్సిందేనని సూచించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు, డిఫాల్ట్ అయిన మిల్లర్లతో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత గురువారం సమీక్ష నిర్వహించారు. 2019-2020 నుండి 2023-2024 సంవత్సరంలో డిఫాల్ట్ అయిన మిల్లర్లు 25 % తో కలిపి వారికి మార్చి 31 తేదీలోగా డిఫాల్ట్ అయిన డబ్బులను ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించారు. డబ్బులు చెల్లించే విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహించరాదని, వెంటనే ఆ డబ్బులు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఖరీఫ్, 2024-25 సంవత్సరం దించుకున్న ధాన్యానికి సంబంధించి 10% బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాలని మిల్లర్లకు సూచించారు. డిఫాల్ట్ అయిన మిల్లర్లకు ఇదే చివరి అవకాశం అని, స్టేట్ పుల్ బియ్యం పెట్టుకునేందుకు చివరి అవకాశం ప్రభుత్వం ఇచ్చిందని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని మిల్లర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను ఎప్పటికప్పుడు పాటించాలని, నిబంధన పాటించని యెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మిల్లర్లు వ్యవహరించాలని సూచించారు ఈ సమావేశములో డిస్టిక్ మేనేజర్ సివిల్ సప్లై డిఎస్ఓ, సివిల్ సప్లయ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన

### (19) మంది సభ్యుల లొంగుబాటు



నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 13

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 19 మంది సభ్యులు జిల్లా పోలీసుల ఎదుట గురువారం లొంగిపోవడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 81 బి ఎన్ మరియు 141 బి ఎన్ సి ఆర్ పి ఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి మరియు ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని (19) మంది మావోయిస్టులు గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఎదుట లొంగిపోవడం జరిగినది.

**లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరములు:**

1. సరోటి మనీష్ అలియాస్ లోకేశ్ అలియాస్ ఆకాష్, . దేవ్ గావ్, ఎడ్కా పిఎస్, కాంకేర్ జిల్లా, ( డి వి సి ఎం, అగ్రికల్చర్ టీం సౌత్ బస్తర్ డివిసి సభ్యుడు). 2. మడివి నంద, 25 సం. జిలేరు గ్రామం, పామడ్ పిఎస్, బీజాపూర్ జిల్లా, ( పి పి సి ఎం, పి ఎల్ జి ఏ, 1 వా బెటాలియన్ సభ్యుడు).3. మడివి హండా, 36 సం. హీరోలి గ్రామం, అరణ్ పూర్ పిఎస్, దంతెవాడ జిల్లా, ( పి పి సి ఎం, పి ఎల్ జి ఏ 1 వ బిఎన్ సభ్యుడు). 4. మడివి హడమ, .గంగా, 25సం. . రాసపల్లి గ్రామం, పామేడ్ పిఎస్, బీజాపూర్ జిల్లా, ( పి ఎం, పి ఎల్ జి ఏ 1 వ బిఎన్ సభ్యుడు).5. మడకం దేవ .సుక్కడ, 35 సం, 0. పుట్టపాడు గ్రామం, సుక్మా జిల్లా, (నిమ్మలగూడెం, ఆర్ పి సి మిలీషియా కమాండర్).6. కలుము ఐత %. ధూల, 40 సం, . పుట్టపాడు గ్రామం, సుక్మా జిల్లా, ( నిమ్మలగూడెం, ఆర్ పి సి మిలీషియా సభ్యుడు).7. పోడియం సమ్మయ్య . చిన్నబ్బి, 45 సం,. ఉడతమల్ల, పామేడ్ పిఎస్ , బీజాపూర్ జిల్లా, (కంచాల ఆర్ పి సి మిలీషియా సభ్యుడు).8. పోడియం నగేష్.లచ్చ, 35 సం, ఉడతమల్ల గ్రామం, పామేడ్ టీఎస్ , బీజాపూర్ జిల్లా, (కందాల ఆర్ పి సి మిలీషియా సభ్యుడు).9. సోడి హర్టాన్ పొట్టి, 45 సం,0. ఉడతమల్ల గ్రామం, సామడ్ పిఎస్ , బీజాపూర్ జిల్లా, (కందాల ఆర్ పి సి మిలీషియా సభ్యుడు),10. పోడియం అడును 5/0 ఇడుమ, 45 సం. ఉడతమల్ల, పామేడ్ పిఎస్, బీజాపూర్ జిల్లా, (కందాల ఆర్ పి సి మిలీషియా సభ్యుడు),11. మడకం ఉంగా లక్మా, 30సం,. ఉడతమల్ల గ్రామం, పామేడ్ పిఎస్, బీజాపూర్ జిల్లా, (కంచాల ఆర్ పి సి మిలీషియా సభ్యుడు), 12. కుంజం మాస 3/0 ఉంగ, 45 సం,. ఉడతమల్ల గ్రామం, పామేడ్ పిఎస్, బీజాపూర్ జిల్లా, (కందాల ఆర్ పి సి మిలీషియా సభ్యుడు), 13. మర్గం సుక్కయ్య, 28 సం, . గోట్ పల్లి, మిలిపియా, పామేడ్ పిఎస్ , బిజాపూర్ జిల్లా, (గోట్ పల్లి ఆర్ పి సి మిలీషియా సభ్యుడు), 14. మడివి ఇడుమయ్య, 30 సం, బట్టిగూడెం, పామేడ్ పిఎస్, బిజాపూర్ జిల్లా, (కొండపల్లి ఆర్ పి సి కొరియర్), 15. సల్వం వెంకట్, 27 సం, పొలగూడెం, పామేడ్ పిఎస్, బిజాపూర్ జిల్లా, (పాలగూడెం ఆర్ పి సి మిలీషియా సభ్యుడు), 16. సల్వం శంకర్, 29 సం,. పాలగూడెం, పామేడ్ పిఎస్, బిజాపూర్ జిల్లా, (పాలగూడెం ఆర్ పి సి మిలీషియా సభ్యుడు), 17. మడివి కోస, ఆడమ, 45 సం,. తాడ్మెట్ల గ్రామం, చింతగుప్ప పిఎస్, సుక్మా జిల్లా, (తాడ్మెట్ల ఆర్ పి సి కమిటీ సభ్యుడు), 18. దిద్దో సూల, 50 దే. తాడ్మెట్ల గ్రామం, చింతగుప్ప పిఎస్, సుక్మా జిల్లా, (తాడ్మెట్ల ఆర్ పి సి, డి ఏ కె ఎం ఎస్ సభ్యుడు), 19. సోడి ఇడుమ, . కోమటిపల్లి గ్రామం, టెర్రమ్ పిఎస్, బిజాపూర్ జిల్లా, (కోమటిపల్లి ఆర్ పి సి, డి ఏ కె ఎం ఎస్ సభ్యుడు), చత్తీస్ఘడ్ రాష్ట్రం.జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జనవరి నెలలో చర్లలో అజ్ఞాత మరియు లొంగిపోయిన మావోయిస్టుల కుటుంబ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఎదుట లొంగిపోవడం వలన కలిగే ప్రయోజనాలు తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ది పొందాలని, కుటుంబ సభ్యులతో కలిసి జీవనం గడపాలని పోలీస్ అధికారులు తెలియజేయడం జరిగినది. ఆ కార్యక్రమంలో (22) మంది మావోయిస్టులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది.గత కొంతకాలంగా నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా, బలవంతపు వసూళ్లో లక్ష్యంగా పనిచేస్తూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే విషయాలను గ్రహించి పైన తెలిపిన మావోయిస్ట్ సభ్యులు పార్టీని వీడి గురువారం పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగినది అని తెలిపారు. లొంగిపోయి సాదారణ జీవనం గడపాలనుకునే పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని లేక స్వయంగా గాని, తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారులను గానీ సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలిపారు. లొంగిపోయిన దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అంధించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు:-అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపీఎస్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, ప్రీతా సెకండ్ ఇన్ కమాండెంట్ (141 బి ఎన్, సి ఆర్ పి ఎఫ్ ),రాజేష్ దోగ్రా డిప్యూటీ కమాండెంట్(81 బి ఎన్, సి ఆర్ పి ఎఫ్ ), మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, దుమ్ముగూడెం సీఐ అశోక్, చర్ల సీఐ రాజు వర్మ, అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

## రుణం కట్టలేదని.. ఇంత దారుణమా..: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

న్యాయమా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకోవాలని, రైతులు అంతా గమనిస్తున్నారని.. ఇలాంటి ఘోరాలను చూస్తూ ఊరుకోరని.. కాంగ్రెస్ నేతల్ని ఇంటి గేటు కూడా తొక్కనియ్యరని కేటీఆర్ వ్యాఖ్యానించారు.కాగా బ్యాంకులో తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని బ్యాంకు అధికారులు ఇంటి గేట్లు ఎత్తుకెళ్లిన ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.

## గ్రామపంచాయతీ ఎన్నికలు

### పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 13

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని, కొత్తగూడెం లోని ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్ నందు గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల అధికారులందరూ శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించుకొని, ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు.జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ, మండల స్థాయిలో పిఓ లకు ఏపీవోలకు త్వరలోనే శిక్షణను అందిస్తామని, మండల స్థాయి అధికారులు అందరూ సంబంధిత శిక్షణను పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పంచాయతీ ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి నగిన సతీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్తగూడెం డివిజన్ మరియు భద్రాచలం డివిజన్ లో ఉన్న 409 మంది రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఈరోజు ఇక్కడ శిక్షణ జరుగుతుందని, డివిజన్ వారీగా ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపులలో సంబంధిత ఆర్వోలు మరియు ఏ ఆర్ ఓ లు జాయిన్ అయి, గ్రూపులో వారికి వచ్చేటువంటి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్, రమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, నాగరాజశేఖర్, మాస్టర్ ట్రైనీలు సాయి కృష్ణ, శ్రీనివాసరావు, చలపతి రాజు, దుర్గ శైలజ, స్వరూప్ కుమార్, బి.వి.ఎల్.కుమార్, ఆనంద్ కుమార్ స్వామి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో మాస్టర్ మైండ్ పాఠశాల ప్రారంభం

### భవిష్యత్ తరాల కోసం గొప్ప ముందడుగు



నేటి కేసరి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఫిబ్రవరి 13

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం పట్టణంలో విద్యా రంగానికి కొత్త ఊపునిచ్చే విధంగా మాస్టర్ మైండ్ పాఠశాల ను గురువారం రోజున ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాఠశాలను ప్రారంభిస్తూ, విద్యార్థులకు అత్యున్నత విద్యను అందించడమే లక్ష్యంగా ఈ పాఠశాల పని చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నేటి విద్యార్థులు రేపటి భవిష్యత్తుకు కరువు రాళ్ల వంటివారు. వారిని సరిగ్గా తీర్చిదిద్దడమే సమాజ అభివృద్ధికి కచ్చితంగా అవసరం" అని పేర్కొన్నారు.పాఠశాల వ్యవస్థాపకులు మాట్లాడుతూ, అత్యాధునిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది, సరికొత్త బోధనా విధానాలతో మాస్టర్ మైండ్ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచేందుకు కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పలువురు విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై, పాఠశాల ప్రారంభోత్సవాన్ని మరింత ఘనంగా మార్చారు.ఈ పాఠశాల ద్వారా ఇబ్రహీంపట్నం విద్యార్థులకు అత్యున్నత స్థాయిలో విద్యను అందించేందుకు బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రత్యేక రాయితీలు కూడా అందుబాటులో ఉంచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాఠశాల నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇబ్రహీంపట్నం ప్రాంతం విద్యాలోకంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం



**నేటి కేసరి జగిత్యాల ఫిబ్రవరి 13:**

తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన కందునూరి అనసూర్య దేవేంద్రమ్మ,బాలక్ష్మి, బోబ్బాటి కరుణ,ఏ.విజయ లక్ష్మి,సంధ్య,అనసూయ, హేమలత,,ప్రభావతి,తదితర 36 మంది విశిష్ట వయోధిక మహిళలను తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా పట్టు శాలువాలతో,మెమోంటో లతో సన్మానించారు. మహిళల హక్కులు,భాద్యతలు అంశంపై ,వయో వృద్ధుల సంరక్షణ చట్టం పై హరి ఆశోక్ కుమార్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లంవిజయ్, పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు,,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావ్, కె.సత్యనారాయణ,నాయకులు దిండిగాల విట్టల్, ,గడ్డం మారుతి,కుంటాల కిషన్, కొక్కుల నారాయణ,వేముల దేవరాజం,,ఉప్పుగళ్ల మురళీధర్,దేవేందర్ రావు,ఎం.డి. యూసూఫ్,ఎక్బాల్, కొండాపూర్ యాకూబ్ హుస్సేన్, దేవేందర్ రావు,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు బుచ్చిరెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,,మహిళా ప్రతినిధులు కరుణ,బైరి రాధ, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవ ఏర్పాట్ల పై సమన్వయ సమావేశం

### – పాల్గొన్న జగిత్యాల జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**నేటి కేసరి జగిత్యాల ఫిబ్రవరి 13**

జగిత్యాల జిల్లా ధర్మపురి లో మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జరిగే బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై రివ్యూ నిర్వహించారు. మార్చి 10 వ తేదీ నుంచి 12 రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రవాణాశాఖ తరపున భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాలనుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఎండ వేడిమి కారణంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిరి - చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులు అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు కేటాయించిన సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులందరూ సమన్వయంతో పని చేసి ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు.ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. భక్తులకు 12 రోజుల పాటు ఉచిత అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈ వో శ్రీనివాస్ పేర్కొన్నారు కలెక్టర్ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రఘు చందర్, ఈవో శ్రీనివాస్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీవో వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ యాజమాన్యానికి... హమాలీ కార్మికులకు కూలి రేట్ల ఒప్పందం....



**నర్సంపేట, నేటి కేసరి, జనవరి 14:**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లో రైస్ మిల్ యాజమాన్యానికి మరియు హమాలి కార్మికులకు మధ్య కుదిరిన కూలి రేట్ల ఒప్పందం. డిసెంబర్ 21-2024 లో గతంలో యజమానులతో చేసు కున్న హమాలి కూలి రేట్ల ఒప్పందం ముగిసినందున నూ తన ఒప్పందం చేసుకొనుటకు యాజమాన్యానికి డిమాండ్ నోటీసు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. స్పందించిన యాజమాన్యాలు గత మూడు దఫాలుగా చర్చలు జరిగాయి. కానీ విఫలమైనాయి అని తెలిపారు. చివరికి గురువారం రోజున రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ గంధం నరేందర్ మరియు ప్రధాన కార్యదర్శి సింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో మరియు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుల సమక్షంలో మరోసారి చర్చలు జరిగి, ఒక ఒప్పందానికి, అంగీకారానికి రావడం జరిగింది. గతంలో యజమానులు అన్ని రకాల పనులకు ఇచ్చిన పాతరెట్లపై 12 శాతం పెంచి ఇచ్చే విధంగా ఒప్పందం జరిగిందని తెలిపారు. అలాగే ఇట్టి ఒప్పందం డిసెంబర్ 21-2026 వరకు వర్తిస్తుందని అన్నారు.ఈ చర్చలలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు శ్రీ గంధం నరేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీ సింగిరికొండ మాధవ శంకర్, హమాలి కార్మిక సంఘాల నాయకులు మోడెం మల్లేశం, కొల్లూరి లక్ష్మీనారాయణ, గంపెల్లి మునిశ్వర్, చింతం యాకన్న, బొల్లి శ్రీనివాస్, సిరి పెల్లి పోషాలు, గాదం రవి, గడ్డం శ్రీనివాస్, భాష రాజేందర్, మంద మల్లయ్య, గొర్రె ప్రశాంత్, రవి, జనార్ధన్, సదయ్య, రాజు, శ్రీనివాస్, దేవన్న, లచ్చి బాబు, రవికుమార్, ఈర్ల రాజు, ఐలయ్య, చంద్రమౌళి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన బాలరాజ్



**కూకట్ పల్లి ,నేటి కేసరి :**

కూకట్ పల్లి సర్కిల్ నూతన సిఐ గా బాధ్యతలు తీసుకున్న రాజేష్ ను గురువారం తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కలికోట బాలరాజు, సునీల్ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరరావు సైతం శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో ప్రధానంగా ఉన్న సమస్యల పైన దృష్టి పెట్టి ప్రజలకు శాంతియుత వాతావరణాన్ని రూపొందించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి, నవీన్, పాల్గొన్నారు.

# శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రతినిధి వీర శేఖర్ రెడ్డి

### -చెరువులను పట్టించుకునేది ఎవరు...?, -కంపు కొడుతున్న కన్నెత్తి చూడని అధికారులు.

### -నిధుల పేరుతో అభివృద్ధిని గాలికి వదిలేస్తున్న యంత్రాంగం.





**శేరిలింగంపల్లి-నేటికేసరి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 123,124 డివిజన్ల లో ఉన్నటువంటి పరికిచెరువు, అలీ తలాబ్ చెరువు, ఎల్లమ్మ బండ చెరువుల పరిస్థితులను చూస్తుంటే అభివృద్ధి విషయంలో ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం ఏ విధంగా పనిచేస్తుందో కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుంది. చెరువులు మొత్తం గుర్రపుడెక్కతో పాటు చెత్త చెదారం, ప్లాస్టిక్ కవర్లతో నిండి ఉన్న పట్టించుకునే వారే లేకపోవడంతో స్థానికంగా నివాసం ఉండే కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజా ఆరోగ్యం పైన లక్షల కోట్లు ఖర్చు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం చెరువుల అభివృద్ధి విషయంలో చిత్తశుద్ధితో పనిచేయడం లేదంటూ స్థానిక కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి విభాగంలో అధికారులు దోమల నివారణ కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి వాటిని నియంత్రించేలా చర్యలు చేపడుతుంటే అది ఏమాత్రం సఫలీకృతం కావడం లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేరుకుపోయిన చెత్తలు దోమల లార్వా పెరగడమే కాకుండా పెద్ద ఎత్తున దోమలు సాయంత్రం సమయంలో ఇండ్లలోకి ప్రవేశిస్తున్న పట్టించుకోవడం లేదంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

**సమస్యను తెలియజేసిన పర్యటించని ప్రజాప్రతినిధులు.**

ఎన్నికల వేళలో చెప్పలేనని వాగ్దానాలు చేస్తూ గెలిచాక ప్రజల ఆరోగ్యం పైన ప్రజాప్రతినిధులు దృష్టిపెట్టడం లేదంటూ ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. రెండు డివిజన్ల లో రోగాల బారిన పడి ప్రజలు అవస్థలు పడుతున్న ఇప్పటివరకు స్థానిక ప్రజాప్రతినిధులు ఒక్కసారి కూడా ఇటువైపు వచ్చి చూడలేదని తమ సమస్యను పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ నుండి మొదలుకొని డివిజన్ వరకు ఎటువంటి సమస్య ఉన్న తీరుస్తామని హామీలు ఇవ్వడం తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు.

**రోగాలతో ప్రజల ఇబ్బందులు.**

చెరువులలో గుర్రపుడెక్క పేరుకొని పోవడంతో దోమలు విజృంభిస్తున్నాయని దీనితో స్థానికంగా ఉండే కాలనీవాసులు ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతూ నానా అవస్థలకు గురవుతున్నారు అన్నారు. చిన్న పిల్లల నుండి మొదలుకొని ముసలి వారి వరకు ఈ రోగాలతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఉదయం, సాయంత్రం వేళల్లో కనీసం బయటకి వచ్చి కూర్చునే వీలు కూడా లేనంతగా దోమల విజృంభిస్తున్నాయని వీటి నివారణలో మాత్రం అధికార యంత్రాంగం విఫలం కావడంతో తామందరం ఆసుపత్రిల పాలవుతున్నామని తెలిపారు.

**సమస్యకు పరిష్కారం ఎప్పుడు...?**

చెరువుల విషయంలో జిహెచ్ఎంసి ఎంటమాలజీ సిబ్బందితోపాటు వివిధ విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాల్సింది పోయి కార్యాలయాలకు పరిమితమై కాలయాపన చేస్తున్నారని ప్రజల నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. చెరువుల్లో చెత్త పడవేయకుండా చర్యలు చేపట్టడమే కాకుండా సాయంత్రం వేళల్లో ఎంటమాలజీ సిబ్బంది ఫాగింగ్ పూర్తిస్థాయిలో చేస్తే కొంత మేరన్న దోమల భారీ నుండి బయటపడే అవకాశం ఉందని అన్నారు. మరోవైపు లార్వా నియంత్రణలో ఎంఓఎల్ బాల్స్ తో పాటు ఎప్పటికప్పుడు లార్వాపెరగకుండా చర్యలు చేపడితే ఇటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయి వారు తెలిపారు.

## ఈ నెల 14న కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి జగిత్యాల జిల్లాలో పర్యటన విజయవంతం చేయాలి


### -: పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్



**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా: వి. నరేందర్ రెడ్డి ధర్మపురికి ఈ నెల 14న శుక్రవారం రోజున రానున్నరని తెలిపారు.ఈ సందర్భంగా మొదట ధర్మపురిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని అనంతరం స్థానిక బ్రాహ్మణ సంఘంలో ఉదయం 10 గంటలకు గ్రాడ్యుయేట్స్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనడం జరుగుతుందనిఅన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్లో మధ్యాహ్నం 11 గంటలకు గ్రాడ్యుయేట్స్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా గ్రాడ్యుయేట్స్ అధిక సంఖ్యలో పాల్గొని సవేశాలను విజయవంతం చేయాలని కోరారు. పట్టభద్రులు ఒక్క సారి ఆలోచన చేయాలని,10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని,రిజర్వేషన్లను మతంతో ముడి పెట్టవద్దని హెచ్చరించారు.కులగణనలో వివరాలు ఇవ్వని వారికి మరో అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.ప్రభుత్వ రిజర్వేషన్లు మతంతో ముడిపెడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడకుండా బిసిలకు 42 శాతం కల్పించడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి కులగణన సర్వే చేశామని,కుల గణనలో పాల్గొనని వారికి సీఎం రేవంత్ రెడ్డి మరో అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ శంకర్, కండ్లపల్లి మాజీ సర్పంచ్ చంద రాధా కిషన్ రావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి



**ఖానాపురం, నేటి కేసరి, జనవరి 14:**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల పరిధిలో కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కి చెందిన వార్డు సభ్యుడు కోరే రాము-నిరోషా దంపతుల కుమార్తె సస్విత పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. చిన్నారి సుస్వితను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ బూస రమ-అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోతు రమేష్, రంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు బందారపు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సామెల్, బీఆర్ టి యు మండల నాయకుడు పోతురాజు కుమార్ స్వామి, పార్టీ నాయకులు పట్టాపురం రాజ్ కుమార్, అశోక్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన 8వ వార్షికోత్సవ కార్యక్రమం

### -విగ్రహ దాత కొంతం శ్రీనివాస్ రెడ్డి-అరుణ దంపతులు

### -హాజరైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





**ఖానాపురం, నేటి కేసరి, జనవరి 14:**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన 8వ వార్షికోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ విగ్రహ దాత కొంతం శ్రీనివాస్ రెడ్డి-అరుణ దంపతులను అభినందించిన నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. కొంతం శ్రీనివాస్ రెడ్డి ఖానాపురంలో పుట్టి పెరిగి హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. పుట్టి పెరిగిన ఊరి కోసం , ఊరు బాగుకోసం తాపత్రయపడే కొంతం శ్రీనివాస్ రెడ్డి 8 సం. రాల క్రితం బస్టాండ్ సెంటర్లో శ్రీ అభయాంజనేయ స్వామి భారీ విగ్రహాన్ని ప్రతిష్టాపన చేయడం జరిగింది. ఊరు బాగుకోసం, ఊరి ప్రజలకు హనుమాన్ ఆశీస్సులు ఉండాలని హనుమాన్ విగ్రహం దగ్గర హోమాలు, పూజలు చేయించి ఖానాపురం ప్రజల మన్ననలను పొందిన కొంతం శ్రీనివాస్ రెడ్డిని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అభినందించారు. ఊరి కోసం, ఊరి ప్రజల కోసం, పుట్టి పెరిగిన ఊరి కోసం మంచి చేయాలని ఆలోచన కలగడం సంతోషంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, హనుమాన్ విగ్రహ ఇంచార్జ్ కొత్తపల్లి వెంకన్న , బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట్రావు నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్, నాయకులు మద్రి రామస్వామి మరియు భక్తులు పాల్గొన్నారు.

## అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన నిందితుడికి 1 సంవత్సరం జైలు శిక్ష,1100 రూపాయల జరిమాన



**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13 :**

జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతే గ్రామానికి చెందిన కల్లెడ సత్తయ్య తేదీ 12- 11- 2019 రోజున అదే గ్రామానికి చెందిన ఆర్ముల్లా మధుసూదన్ అను వ్యక్తి మోతే బైపాస్ రోడ్డు దగ్గర హార్వెస్టర్ రిపేర్ నిమిత్తం సత్తయ్యని పిలవగా అక్కడికి వెళ్లిన సత్తయ్య హార్వెస్టర్ కట్టర్ బార్ ఎక్కించుతుండగా మధుసూదన్ నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా హార్వెస్టర్ ను అకస్మాత్తుగా ముందుకు నడపగా, హార్వెస్టర్ పెద్ద టైర్ సత్తయ్య ఎడమకాలు పై నుండి వెళ్ళగా అతనికి తీవ్ర గాయం అయ్యి హాస్పిటల్ కి తరలించారు. ఈ విషయం గురించి కల్లెడ సత్తయ్య జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ సిహెచ్ సతీష్ నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు.సాక్షులను విచారించిన జడ్జి శ్రీనిజ కొహిర్కర్ నిందితుడికి 1 సంవత్సరం జైలు శిక్ష 1100 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ, బహుజన, స్వచ్ఛంద సంస్థ నాయకులు

### -బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు దేగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట, నేటి కేసరి, జనవరి 14:**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో దళిత హిందూ పరిషత్ నాయకుడు గొర్రె అనిల్ కుమార్-దీపిక దంపతుల ఏకైక పుత్రిక చి. అరుంధతి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి దేగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు బహుజన నాయకులు మరియు నవభారత్ రిపోర్టర్ నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఈదుల కృష్ణ, బీసీ సంఘం జిల్లా నాయకులు నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, బీసీ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, డి బీ ఆర్ పి వ్యవస్థాపక అధ్యక్షుడు ఇమ్మడి బాబు, ఛాయా స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి కోట దేవిడ్, పాస్టర్ ఎర్ర పాల్ లు చిన్నారిని ఆశీర్వదించారు.



## ఆప్ ఓటమి ప్రజాస్వామ్య విజయమేనా?

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ ఓడిపోయింది. మధ్యతరగతి ఓటర్లు మందహాసం చేస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ ప్రత్యర్థులు ఆనంద తాండవం చేస్తున్నారు. క్షమించాలి, నేనీ విజయోత్సవాలలో పాల్గొనలేను. ఇది నిజంగా 'ఆమ్ ఆద్మీ' విజయమేనా అని ప్రశ్నిస్తున్నాను. పది సంవత్సరాల క్రితం ఆప్‌లో పనిచేస్తున్న మాలో కొంతమందిపై పుకార్లు పుట్టించి, అవమానించి గెంటివేసిన వైనాన్ని నేను మరచిపోయానని మీరు పొరపడవద్దు. ఒక విశాల రాజకీయ సన్నివేశం గురించి యోచిస్తున్నప్పుడు నా వ్యక్తిగత అనుభవాలు, ఎంత చేదువైనా, ఆ వివేచనను ప్రభావితం చేయడాన్ని అనుమతించను. ఢిల్లీ ఎన్నికలలో బీజేపీ గెలుపు, ఆప్ ఓటమి ఆ విస్తృత రాజకీయ సన్నివేశంలో ఒక భాగం మాత్రమే. ఆ ఆలోచన నా గురించి కాదు, ఆప్, దాని నాయకుల గురించీ కాదు. నేను ముందే ప్రస్తావించినట్టు అది 'ఆమ్ ఆద్మీ' గురించి. చింత, కలత, ఆందోళన మిళితమైన మనసుతో నిట్టూరుస్తున్నాను.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఆప్ పదేళ్ల పాలన ఒక ప్రజాభిప్రాయ సేకరణ. ప్రజలు ఆప్ పాలనను నిర్ద్వం ద్వంగా తిరస్కరించారు. ఢిల్లీ ప్రజల ఆప్ తిరస్కారం బీజేపీకి అధికార లబ్ధిని సమకూర్చింది. గమనించారా? పరాజిత ఆప్, విజేత బీజేపీ మధ్య ఓట్ల శాతం కేవలం 3.5శాతం మాత్రమే. బీజేపీ సాధించుకున్న సీట్ల సంఖ్యను సూచిస్తే విజేత ఓట్ల వాటా పరాజిత ఓట్ల వాటా కంటే చాలా అధికంగా ఉండవచ్చునే భావన కలుగుతుంది. అయితే వాస్తవంగా ఆ రెండు వాటాల మధ్య తేడా ఊహాత్మక అంచనా కంటే చాలా తక్కువగా లేదూ?!

ఢిల్లీ ఎన్నికల ఫలితం ఎటువంటి పరిస్థితులలో విరుద్ధంగా ఉండేదో ఊహించడం కష్టమేమీ కాదు. అవినీతి ఆరోపణలు ప్రజల దృష్టికి వెళ్లకుండా ప్రసార మాధ్యమాలు బీజేపీ నాయకులను కాపాడిన విధంగానే ఆప్ నేతలనూ ఆదుకున్నట్టయితే పరిస్థితి మరో విధంగా ఉండేది. ఢిల్లీ ఎన్నికలు కేంద్ర బడ్జెట్‌కు ముందే నిర్వహించేందుకు ఎన్నికల సంఘం శ్రద్ధ చూపి ఉన్నట్టయితే, అలాగే ఢిల్లీ ఓటర్లను లక్ష్యం చేసుకునేందుకు కేంద్ర బడ్జెట్‌ను అనుమతించబోమన్న తన హామీకి ఈసీ కట్టుబడి ఉన్నట్టయితే పరిస్థితి భిన్నంగా ఉండేది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జార?ండ్‌లో వలే మహిళలకు నగదు బదిలీ పథకాన్ని అమలుపరచడంలో ఢిల్లీ ప్రభుత్వాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ నిరోధించకుండా ఉన్నట్టయితే ఓటర్లు అంతగా ఆప్‌కు వ్యతిరేకమయ్యేవారు కాదు అని నిశ్చితంగా చెప్పవచ్చు. ఆప్, కాంగ్రెస్‌లు పొత్తు పెట్టుకోకపోయినా ఎక్కడ పోటీ చేయాలి, ఎన్ని సీట్లకు పోటీ చేయాలి అనే విషయమై అవగాహన కుదుర్చుకున్నట్లయితే ఈ రెండు పార్టీల పరిస్థితి మరింత మెరుగ్గా ఉండేది. ప్రస్తావించిన వాటిలో ఏ ఒక్కటైనా సంభవించి ఉన్నట్టయితే మరో 2 శాతానికి పైగా ఓట్లు ఆప్‌కు చేకూరేవి. ఎన్నికల ఫలితాలపై పతాక శీర్షికలు భిన్నంగా ఉండేవి.ఇదే సమయంలో ఓటర్లలో 'ప్రభుత్వ వ్యతిరేకత' చాలా తీవ్రంగా ఉందన్నది ఒక కొట్టివేయలేని వాస్తవం. అయితే ఈ వ్యతిరేకతను ఓట్ల వాటాల వైనం పూర్తిగా ప్రతిబింబించలేదు. ప్రజల శ్రేయస్సుకు సంబంధించిన వివిధ అంశాల%–%అభివృద్ధి, రోడ్లు, పారిశుద్ధ్యం, తాగు నీటి సరఫరా%–% లో ఆప్ సర్కార్‌పై ప్రజల్లో భ్రమలు పూర్తిగా తొలగిపోయాయని సిఎస్‌డిఎస్%–%లోక్‌నీతి సర్వే ధ్రువీకరించింది. ఆప్ ప్రభుత్వం పనితీరుపై ప్రజల సంతృప్తి, కేంద్ర ప్రభుత్వ పనితీరు పై కంటే తక్కువగా ఉన్నది. అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యక్తిగతంగా ప్రజాదరణ ఆ పార్టీకి లభించిన ఓటర్ల వాటా కంటే తక్కువగా ఉన్నది. అవినీతి నిర్మూలన నినాదంతో ప్రభవించిన ఆప్ ప్రభుత్వం 'పూర్తి'గా లేదా 'కొంతమేరకు' అవినీతి సర్కార్ అని ఢిల్లీ ఓటర్లలో మూడింట రెండు వంతుల మంది అభిప్రాయపడడం దిగ్భ్రాంతికరమైన విషయం. ఆప్‌కు ఓటు వేసిన ఢిల్లీ ఓటర్లలో చాలా మంది ఆ పార్టీని అంతగా ఇష్టపడడం లేదన్నది కూడా నిరాకరించలేని వాస్తవం. ఆప్‌కు ఒక గట్టి ప్రత్యామ్నాయం ఉన్నా, బీజేపీ తరపున విశ్వసనీయమైన ముఖ్యమంత్రి అభ్యర్థి ఉన్నా లేదా కాంగ్రెస్ ఒక గెలుపు గుర్రంగా కనిపించినా ఈ ప్రజాభిప్రాయసేకరణలో ఆప్ పట్ల మరింత వ్యతిరేకత వ్యక్తమై ఉండేది.

అవును, ఈ ఎన్నికల పరాజయం ఆప్‌కు పూర్తిగా యుక్తమైనదే. అయితే అందుకు సంతోషించవలసింది ఏమీ లేదు. నిజానికి రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యం మన దేశంలో సుస్థిరంగా వర్ధిల్లాలని కోరుకుంటున్న వారు ఆప్ ఓటమిలోని అపశకునాలకు ఆందోళన చెందాలి, మన గణతంత్ర రాజ్య భవిష్యత్తు గురించి శ్రద్ధతో ఆలోచించాలి. ఆప్ ఓటమికి నేను చింతిస్తున్నాను %–% ఆ పార్టీకి నేను అభిమానిని అయినందువల్ల కాదు. రాజకీయాలలో మౌలిక పరివర్తన సాధించేందుకు ప్రభవించిన పార్టీ అది. ఆవిర్భవించిన మొదటి రెండు సంవత్సరాలలోనే ప్రజామోదం సంపూర్ణంగా పొందిన పార్టీ అది. ఆ పార్టీ అధినేత వ్యక్తిపూజను పోత్సహించాడు, సకల అధికారాలనూ తన చేతుల్లో కేంద్రీకరించుకున్నాడని నిక్కచ్చిగా చెప్పక తప్పదు. ఇక ఆయన సన్నిహితులు, ఆంతరంగికులు నిగూఢ రాజకీయాలు చేశారు, రెండు నాల్కలతో మాట్లాడారు, సాధారణ పార్టీ కార్యకర్తను లక్ష్యపెట్టలేదు. ఏతా వాతా ఏ పార్టీల నయితే అధికారం నుంచి, జాతి రాజకీయ జీవితం నుంచి తొలగించేందుకు పుట్టిందో ఆ ప్రధాన స్రవంతి రాజకీయ పక్షాల కంటే ఆప్ భిన్నమైనది కాదని రుజువయింది. మీడియాలో ముఖ్యమంత్రి నివాసం 'శీష్ మహల్' గురించి అతిశయోక్తులతో ఉధృత ప్రచారం జరిగింది. పార్టీ నాయకులు పదే పదే మాట్లాడిన గాంధేయ ఆదర్శాలకు విరుద్ధంగా వారి జీవన శైలి ఉన్నందునే మీడియా నిశిత విమర్శలు అనివార్యమయ్యాయి. మద్యం కుంభకోణంలో ఆప్ నాయకులకు న్యాయస్థానాలు ఎటువంటి శిక్ష విధించని మాట నిజమే. అసలు వారు ఆ అవినీతికి పాల్పడినట్లు న్యాయసమ్మతమైన రుజువులు లభించకపోవచ్చు. అయినా మద్యం కుంభకోణం మిథ్య కాదు. ఆప్‌కూ నైతిక విలువలు లేవనే కఠోర వాస్తవాన్ని ప్రజలకు అది స్పష్టం చేసింది.

ఆప్ ఓటమికి నేను కలత చెందుతున్నాను. 'ఢిల్లీ నమూనా' ఆదర్శప్రాయమైనదని విశ్వసించడం వల్ల కానే కాదు. ఆప్ సర్కార్ ప్రభుత్వ విద్యారంగానికి రాజకీయ ప్రఖ్యాతి తీసుకువచ్చింది. ప్రభుత్వ బడులలో సదుపాయాలను మెరుగుపరిచింది. మరి నాణ్యమైన విద్య ఢిల్లీ బాలలకు అందినదా అనే విషయం పూర్తిగా చర్చనీయాంశమే. మొహల్లా క్లినిక్‌లు ఒక మంచి ఆలోచన. అయితే వాటిని అమలుపరిచిన తీరు ఆరోగ్య సాధకంగా లేదు. ఉచిత విద్యుత్ , మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం మొదలైనవి పేదల సంక్షేమం పట్ల ఆప్ రాజకీయ సంకల్పానికి అద్దం పడుతున్నాయి. అయితే అందుకు ఖర్చు చేసిన నిధులను ప్రజల జీవన స్థితిగతుల మెరుగుదలకు దోహదం చేసే దీర్ఘకాలిక సంస్థాగత మెరుగుదలకు వినియోగించి ఉండవలసింది. పట్టణ ప్రాంతాల మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఢిల్లీ నమూనా చేసిన దోహదం పెద్దగా ఏమీ లేదు. వ్యర్థ పదార్థాల నిర్వహణపై శ్రద్ధ చూపలేదు. నీటి, వాయు కాలుష్యాలను సమర్థంగా నిరోధించలేదు. కొన్ని రంగాలలో పరిస్థితులు పాక్షికంగా మెరుగుపడినా ఆ మెరుగుదల ఏ విధంగానూ ఆదర్శ నమూనా కానేకాదు.ఢిల్లీ నగర%–%రాజ్య విధానాలు, రాజకీయాలలో నిరుపేదల రాజకీయ ప్రాధాన్యాన్ని తుడిచివేసేందుకు ఆప్ ఓటమి నాంది అవుతుందని నేను అమితంగా వ్యాకులత చెందుతున్నాను. ఆప్ ప్రభుత్వం ఎన్ని పరిమితులతో అయినప్పటికీ నగరంలో అనధికారికంగా నివసించక తప్పని పరిస్థితులలో కునారిల్లుతున్న ఢిల్లీ వాలాలలో చాలా మందికి రక్షణ కల్పించింది. పేదల, కొత్తగా నగరానికి వలసవచ్చిన అభాగ్యుల, దళితుల సమస్యల పరిష్కాం పట్ల శ్రద్ధ చూపింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన బీజేపీ అజెండా ఢిల్లీని అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నగరంగా అభివృద్ధిపరచడం. యమునానది తీర ప్రాంతాల అభివృద్ధి, సుందరీకరణ మొదలైనవి ఆ అజెండాలో ఉన్నాయి. ఇవన్నీ ఢిల్లీ జనాభాలో మెజారిటీగా ఉన్న పేదలు, నిరుపేదలు నగరంలో లేకుండా చేసేందుకు దారితీస్తాయి. దేశ రాజకీయాలలో ఎటువంటి మినహాయింపులేని సంపూర్ణ ప్రాబల్యాన్ని నెలకొల్పుకోవాలన్న ఆకాంక్షను నెరవేర్చుకోవడంలో బీజేపీ మరో అడుగు ముందుకు వేసేందుకు ఢిల్లీ ఎన్నికలలో విజయం తోడ్పడుతుందని నేను ఆందోళన చెందుతున్నాను. ఎన్నికల సంఘం బీజేపీ పక్షపాతిగా వ్యవహరించడాన్ని, అన్ని పక్షాలకు సమ అవకాశాలు కల్పించకపోవడాన్ని ఎవరూ ప్రశ్నించడానికి ఆస్కారం లేకుండా పోతుంది. మరీ ముఖ్యంగా ఆప్ ఓటమితో ప్రత్యామ్నాయ రాజకీయాలకు అవకాశం లేకుండా పోతుందని, అటువంటి ప్రయత్నాలు చేసే శక్తులకు తీవ్ర విఘాతం కలుగుతుందని నేను భయపడుతున్నాను. ఈ విషయమై మీరూ ఆందోళన చెందాలి.

-ఎడిటర్



# చిల్లర ఉచితం

నోట్లు ఇచ్చి నాణేలు తీసుకోవడానికి సాధారణంగా కొంత కమిషన్ తీసుకుంటారు. ముఖ్యంగా వ్యాపార వర్గాలకు చిల్లర చాలా అవసరం. ఒక్క రూపాయి అదనంగా చెల్లించకుండా ఉచితంగా నాణేలు ఎలా పొందవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.డబ్బు విలువ నాణేనికి, నోటుకి ఒకేలా ఉంటుంది. పది రూపాయిల నోటుకు ఎంత విలువ ఉంటుందో.. పది రూపాయిల కాయిన్‌కు అదే విలువ ఉంటుంది. కానీ ఎక్కువమంది నోట్లు తమ వద్ద పెట్టుకోవడానికి ఇష్టపడతారు. కానీ చిల్లర దుకాణాలు, హోటల్స్, టీస్టాల్స్ వాళ్లకు చిల్లర ఎక్కువ అవసరం అవుతుంది. ఏవైనా పండుగలు, పుష్కరాలు లేదంటే ఇంట్లో ఏవైనా శుభకార్యాలు, పూజలు, వ్రతాలు చేసేటప్పుడు చిల్లర ఎక్కువమొత్తంలో అవసరం అవుతుంది. చిల్లర అవసరమైనప్పుడు వందకు పది రూపాయిల కమిషన్ ఇచ్చి ఎక్కువమంది తీసుకుంటారు. అలాగే టీస్టాల్స్, హోటల్స్, చిల్లర దుకాణాల వారు సైతం చిల్లరను కమిషన్‌కు కొనుక్కుంటారు. రోజూవారి చిల్లర అవసరమైన వాళ్లకు తక్కువ కమిషన్‌కే అందిస్తారు. కొన్ని సందర్భాల్లో ఎక్కువమొత్తంలో చిల్లర అవసరమైనప్పుడు మార్కెట్‌లో లభించదు. ముఖ్యంగా పూజలు, పండుగల సమయంలో, పుష్కరాల సమయంలో చిల్లరకు భారీ డిమాండ్ ఉంటుంది. అలాంటి సమయంలో రూపాయి కమిషన్ చెల్లించకుండా నోట్లు ఇచ్చి చిల్లర ఎలా పొందాలో తెలుసుకుందాం.

రిజర్వుబ్యాంకులో..నాణేలకు చిల్లర కావాలంటే బ్యాంకులో కూడా ఎక్కువ ఇవ్వరు. నోట్లు కావాలంటే పది రూపాయిలు, 20 రూపాయిలు లేదా 50, 100 రూపాయిల నోట్లు బ్యాంకులో ఇస్తారు. పూర్తిగా నాణేలు కావాలంటే రిజర్వుబ్యాంకులో తీసుకోవచ్చు.

రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయాల్లో ఉచితంగా అవసరమైనన్ని నాణేలను ఎలాంటి అదనపు రుసుము తీసుకోకుండా ఇస్తారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు దగ్గరలో హైదరాబాద్‌లో ఈ సదుపాయం అందుబాటులో ఉంది. రూపాయి మొదలు ఇరవై రూపాయిల నాణేం వరకు ఇక్కడ లభిస్తాయి. వెయ్యి రూపాయిల మొదలు ఎన్ని లక్షల వరకైనా చిల్లరను ఇస్తారు. దీనికోసం కొన్ని నిబంధనలు పాటించాలి. వాస్తవానికి రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయాల్లో పూర్తి భద్రత ఉంటుంది. ఈక్రమంలో ఈ కార్యాలయంలోకి వెళ్లాలంటే పూర్తి తనిఖీ తర్వాత మాత్రమే లోపలకి అనుమతిస్తారు. చిల్లర కోసం ఎవరైనాసరే రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లొచ్చు. ఇక్కడ ఉచితంగా ఎలాంటి అదనపు రుసుము లేకుండా నాణేలు పొందవచ్చు.

### గుర్తింపుకార్డు తప్పనిసరి..

నోట్లు మార్చి నాణేలు కావాలనుకునేవాళ్లు తమ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లాలి. వెళ్లగానే గేటు బయట భద్రతా సిబ్బంది ఏ పని కోసం వచ్చారని అడుగుతారు. చిల్లర కోసం అని చెబితే.. ఆధార్ కార్డు చూపించమని అడుగుతారు. కార్డు మీదేనని నిర్ధారించుకున్న తర్వాత గేటు లోపలకి అనుమతిస్తారు. లోపలకి ప్రవేశించగానే భద్రతా సిబ్బంది తనిఖీ చేస్తారు. ఎలాంటి పెద్ద పెద్ద బ్యాగులను లోపలకి అనుమతించరు. గేటు బయట మాత్రమే బ్యాగులను భద్రపర్చుకోవాలి. మీవద్ద ఎలాంటి నిషేధిత వస్తువులు లేవని నిర్ధారించుకున్న తర్వాత కార్యాలయంలోనికి అనుమతిస్తారు. అదే సమయంలో మొబైల్ ఫోన్‌ను స్విచ్చాఫ్ చేయాల్సి ఉంటుంది. సైలెంట్‌లో పెట్టుకునే వెసులుబాటు ఉంటుంది. కానీ చాలా సందర్భాల్లో ఫోన్ స్విచ్ఛాఫ్ చేయాలని భద్రతా సిబ్బంది అభ్యర్థిస్తారు. ఆ తర్వాత లోపల చిల్లర కోసం మీరు ఒక దరఖాస్తు నింపాల్సి ఉంటుంది. ఆ అప్లికేషన్‌ను ఉచితంగా ఇస్తారు. ఈకార్డు పొందేందుకు మీ ఆధార్ కార్డు చూపించాలి. మీ వివరాలు నమోదుచేసుకుని మీకు అవసరమైన అప్లికేషన్ ఇస్తారు. మీకు కేటాయించిన సీట్లో కూర్చుని దరఖాస్తు నింపాల్సి ఉంటుంది. ఆ తర్వాత మీకు నిర్దేశించిన కౌంటర్‌లో దరఖాస్తుతో పాటు నోట్లు ఇస్తే.. అంతే మొత్తంలో నాణేలు అందిస్తారు. మీకు ఏ విధమైన నాణేలు కావాలో అప్లికేషన్‌లో పొందుపర్చాలి. ఇలా చేస్తే రూపాయి అదనపు ఖర్చు లేకుండా మీకు అవసరమైన మొత్తంలో చిల్లర నాణేలు పొందవచ్చు.

## ప్లాస్టిక్ కంటైనర్‌లో వేడి ఆహారం తింటున్నారా.. ఇది తెలుసుకోండి..



మార్కెట్లో ప్లాస్టిక్‌తో తయారు చేయబడిన వివిధ రకాల వస్తువులు కళ్ళను కట్టిపడేస్తాయి. ఇందులో లంచ్ బాక్స్‌లు కూడా ఉన్నాయనడంలో తప్పు లేదు. చాలా మంది ప్లాస్టిక్ లంచ్ బాక్స్‌లను వాడుతుంటారు. అయితే, ఇలా ప్లాస్టిక్ బాక్స్‌లలో ఫుడ్ తినడం వల్ల ఆరోగ్యం మరింత దిగజారిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఆహారాన్ని ప్లాస్టిక్ పాత్రలలో నిల్వ చేయకూడదని సూచిస్తున్నారు.క్యాన్సర్..కొన్ని పునర్వినియోగ ప్లాస్టిక్ సంచులలో తక్కువ-గ్రేడ్ ప్లాస్టిక్ ఉంటుంది. ఇందులో అధిక మొత్తంలో పాలీ వినైల్ క్లోరైడ్, పాలీస్టైరిన్ ఉంటాయి. కొన్నిసార్లు చాలా వేడిగా ఉండే ఆహార పదార్థాలను అటువంటి మూలకాలు ఉన్న ప్లాస్టిక్ కంటైనర్లలో నిల్వ చేస్తారు. వేడి ఆహారం ప్లాస్టిక్ నుండి బిస్ఫినాల్ ఎ, బిస్ఫినాల్ ఎస్ వంటి హానికరమైన రసాయనాలను విడుదల చేస్తుంది. అదనంగా స్టైరిన్, థాలేట్ మూలకాలు కూడా విడుదలవుతాయి. ఈ రసాయనాలు తరచుగా క్యాన్సర్‌కు కారణమవుతాయి.మహిళలకు చాలా ప్రమాదకరం.. కొన్ని మైక్రోప్లాస్టిక్ ఫైబర్స్ మన రక్తప్రవాహంలోకి ప్రవేశించి వివిధ ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. ఇది మహిళల శరీరంలో ఉత్పత్తి అయ్యే ఈస్ట్రోజెన్ హార్మోన్ కు మంచిది కాదు. దీనివల్ల మహిళల్లో రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. ప్లాస్టిక్ కంటైనర్లలో ఆహారం తినడం వల్ల మైక్రోప్లాస్టిక్‌లు మన శరీరంలోకి ప్రవేశించి మనకు సమస్యలను కలిగిస్తాయి.

## ఫ్రాన్స్‌లో అమరవీరులకు మోదీ శ్రద్ధాంజలి ఇండియన్ కాన్సులేట్ ప్రారంభం



దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్వశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని మెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. ఫ్రాన్స్‌లో అమరవీరులకు మోదీ శ్రద్ధాంజలి, ఇండియన్ కాన్సులేట్ ప్రారంభంన్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్‌లో జరుపుతున్న మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్వశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని మెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు.మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు.దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

## పాకిస్థాన్‌లో హిందువులపై ఆగని దాడులు.. బలూచిస్తాన్‌లో ఏం జరిగిందో తెలుసుకుంటే..!



పాకిస్థాన్‌లో నివసిస్తున్న హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. పొరుగు దేశంలో మైనారిటీలుగా జీవిస్తున్న హిందూ ప్రజల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. నిరంతర ఉగ్రవాద దాడులకు జడిసి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయాందోళనలతో కాలం వెళ్లదీస్తున్నారు. తాజాగా కొందరు ఆగంతకులు బలూచిస్తాన్‌లో హిందువులను కాల్చి చంపారు. పాకిస్థాన్‌లో నివసిస్తున్న హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. పొరుగు దేశంలో మైనారిటీలుగా జీవిస్తున్న హిందూ ప్రజల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. నిరంతర ఉగ్రవాద దాడులకు జడిసి భయాందోళనలతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ చెప్పిన ప్రకారం, తాజాగా కొందరు ఆగంతకులు పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో హిందువులను బహిరంగంగానే కాల్చి చంపారు. అనుమానిత ఉగ్రవాద దాడుల పనే అని పాకిస్థాన్ పోలీసులు ధృవీకరించారు.పాకిస్తాన్‌లో ఉన్న బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని హిందువులపై ఉగ్రవాద ముఠాల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. అందరూ చూస్తుండగానే కాల్పుల చేయడం లేకపోతే దాడి చేసి చంపడం పరిపాటిగా మారింది. భద్రతపై ఆందోళనలు వ్యక్తం చేస్తున్నా ఈ విషాదకర దాడులు ఆగడంలేదు. తాజాగా బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని కిచ్ జిల్లాలోని టర్బాట్ ప్రాంతంలో కొందరు ఆగంతకులు బహిరంగంగా ఇద్దరు హిందువులను కాల్చి చంపారు. ఈ దాడిలో చనిపోయిన వ్యక్తులు హరిలాల్, మోతీలాల్‌గా పోలీసులు గుర్తించారు. ఈ అనుమానిత ఉగ్రవాదుల దాడిలో మరో హిందూ పౌరుడైన షెరోల్ కూడా తీవ్రంగా గాయపడినట్లు పాకిస్థాన్ పోలీసులు ధృవీకరించారు. అయితే, ఈ దాడికి ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహిస్తున్నట్లు ఎలాంటి ప్రకటన చేయలేదు.బైక్‌పై వచ్చి బహిరంగంగా హిందువులపై కాల్పులు.. ఇది కాకుండా, ఈ దాడిలో మరో వ్యక్తి కూడా మరణించాడు. ముసుగులు ధరించిన ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి మార్కెట్ సమీపంలో నలుగురిపై కాల్పులు జరిపినట్లు డిఐజీ అర్సలాన్ ఖోకర్ తెలిపారు. మరణించిన ముగ్గురు వ్యక్తులు వ్యాపారవేత్తలని.. వ్యాపార పోటీ కారణంగా వారు కాల్చి చంపేసి ఉండవచ్చని మరో పోలీసు అధికారి తెలిపారు. కాగా, బలూచిస్తాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్టి ఈ సంఘటనను ఖండించారు.

## ముందస్తు ప్రణాళికతో పనులను పూర్తి చేయాలి

### -: కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**శేర్లింగంపల్లి నేటి కేసరి వీర శేఖర్ రెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13**
శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీలో సుమారు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం స్థానిక కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులలో జాప్యం జరగకుండా త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులకు కాంట్రాక్టర్ కు తెలియజేశారు. రోడ్డుపై లెవెలింగ్ తో పాటు క్యూరింగ్ సరిగ్గా అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, మహేష్, బషీర్, ఖలీమ్, పుట్టం దేవి, రాజు, శ్రీను, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భూనిళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### -పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**నేటి కేసరి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఫిబ్రవరి 11**
పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కద్బుల్లాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ భూనిళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తుల సాన్నిధ్యంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ పవిత్రమైన వేడుకల్లో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఆయనను సన్మానించారు. భక్తుల నడుమ కొనసాగుతున్న ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో మార్మోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, ఆధ్యాత్మికత మన సంస్కృతిలో కీలకమైన భాగం అని, ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. సాంప్రదాయాలకు పట్టం కట్టే విధంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు అభినందనీయమైనవి అని, భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన రథోత్సవం, అన్నదానం కార్యక్రమాలు భక్తులను ఆకర్షించాయి. భక్తుల హర్షధ్వానాల మధ్య వైభవంగా కొనసాగుతున్న ఉత్సవాలు శ్రీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందజేస్తున్నాయని, భక్తుల విశ్వాసానికి ప్రతిబింబంగా నిలుస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ రథోత్సవం ఘనంగా నిర్వహింపు



**నేటి కేసరి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఫిబ్రవరి 13**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆరుట్ల గ్రామంలో గురువారం రోజు శ్రీ శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ రథోత్సవ మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పవిత్రమైన కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై, స్వామివారి రథోత్సవంలో పాలుపంచుకొని భక్తులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్థులు భారీగా హాజరై, స్వామివారి రథాన్ని లాగుతూ తమ భక్తిని ప్రదర్శించారు. వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హారతి, అన్నదానం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, "ఇది మాకు ఎంతో పవిత్రమైన రోజు. భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజలకు భక్తి భావాన్ని పెంచడంతో పాటు సామాజిక సమగ్రతను కలిగిస్తాయి" అని పేర్కొన్నారు. ఈ మహోత్సవం భక్తజన సందోహంతో హోరెత్తిపోగా, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# క్రిమినల్ చట్టలున్నా అమలులో తాచ్చారం

### -ప్రభుత్వల వైఫల్యం వల్లే ప్రజలకు అన్యాయం

### -విలేఖరుల సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**నేటి కేసరి ప్రతినిధి హుస్నాబాద్ ఫిబ్రవరి 13**
దేశంలో పరిపాలకులు సగానికి పైగా ప్రజల ఓట్లతో గెలిచాక ప్రజా గొడు పట్టని వాళ్ళు ఉండటం వల్ల ప్రజలు నష్ట పోతున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధికారులను పాలకులు పని చేయనివ్వడం లేదని అనేక క్రిమినల్ చట్టాలు ఉన్నాప్పటికి పాలకుల పనితీరు వల్ల చట్టలు అమలులో నిర్లక్ష్యం చేయడంతో ప్రజలకు అన్యాయం జరుగుతోందని చాడ వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. పార్లమెంటులో ఉన్న ప్రజా ప్రతినిధులు సగానికి పైగా నేరచరిత్ర ఉన్న వాల్లే ఉన్నారని వారి మూలంగానే ప్రభుత్వ అధికారులు చట్టాలను అమలు చేయకుండా సరిగ్గా పని పని చేయడం లేదని అందువల్లే ప్రజలకు అన్యాయం జరుగుతుందని చాడ వెంకటరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్ర మోడీ కొత్త చట్టాలు తీసుకోచ్చి ప్రజలకు మేలు చేస్తారని ప్రజలకు ఏమాత్రం నమ్మకం లేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నన భోజనం చేస్తున్న వంట మనుషులైన పేదలకు నెల నెలా బిల్లులు అంతే కాకుండా కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని భారత రాజ్యాంగం ప్రకారం కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎందుకని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించి ఎందుకు న్యాయం చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల ఏర చూపి ప్రజలను ఆకర్షించడానికి అనేక వాగ్దానాలు చేసి అమలులో పాలకులు వైఫల్యం చెందడం వల్ల ప్రజలు నష్ట పోతున్నారని పాలకులను చాడ వెంకటరెడ్డి ప్రశ్నించారు. రానున్న స్థానిక సంస్థల



ఎన్నికల్లో ఎక్కువ సిట్లు గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త నాయకులు నిర్విరామంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొయిని అశోక్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్య నారాయణ, యెడల వనేష్, అక్కన్నపెట కోహెడ మండలాల సిపిఐ కార్యదర్శులు కొమ్ముల భాస్కర్, ముంజ గొపి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, ఎగ్గోజు సుదర్శన్, బొజ్జపురి రాజు, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెరిపోతుల జనార్ధన్, రైతుసంఘం నాయకులు జంగ విజయ, కాల్వల ఎల్లయ్య, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, పొదిల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేద్దాం...

### -మంచిర్యాల సి.ఐ. ప్రమోద్





**నేటి కేసరి మంచిర్యాల ఫిబ్రవరి 13**
యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, మాదక ద్రవ్య రహితసమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేద్దామని మంచిర్యాల సి.ఐ. ప్రమోద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్, మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా నిర్వహించి యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి ఎక్సైజ్‌శాఖ ఇన్స్ పెక్టర్ మనీషా రాథోడ్, కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి. సులేమాన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల సి.ఐ. మాట్లాడుతూ బాలబాలికలు, యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా, యువత తాము ఉన్న పరిసరాలలో ఇతరులు ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లయితే వెంటనే డ్రగ్స్ హెల్ప్ లైన్ నం. 14446 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని, సామాజిక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించి, యాంటీ డ్రగ్స్ సంబంధిత వివరణాత్మక వీడియోలను స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ రేఖ, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సందీప్, సంబంధిత అధికారులు, అధ్యాపక వర్గం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి భారీ ర్యాలీతో బయలుదేరిన చీకటి కార్తీక్

### -అభినందనలు తెలిపి ఆశీస్సులు అందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 13**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ( నేటి కేసరి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిచిన చీకటి కార్తీక్ శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా పాల్వంచ కేశవాపురం పెద్దమ్మతల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు అందుకుని దాదాపు 150 కార్లతో గురువారం భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ ర్యాలీతో బయలుదేరిన చీకటి కార్తీక్ బృందానికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై గౌరవంలేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోంది

### -ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపి.

### -సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



**నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 13**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై గౌరవంలేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని వాసవి బాంకెట్ హాల్ లో సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సభ్యులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపి ప్రభుత్వం ఉందని, అధికారం కోసం బిజెపి ఎంతకైనా తెగిస్తున్నారని, అందులో భాగంగానే అక్రమ కేసులు పెట్టి సీబీఐ, ఈ డి ద్వారా దాడులు జరుపుతూ ప్రతి పక్షాలను భయపెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానే అని అన్నారు. సమ సమాజ స్థాపన-సోసిలిస్టు రాజ్యమే సీపీఐ లక్ష్యం ఈ సందర్భంగా తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కునేందుకు సిపిఐ సిద్ధం ఈ సందర్భంగా అన్నారు.

## దుర్గామాత ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం



**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 13, నేటికేసరి**
దుర్గామాత 11వ వార్షికోత్సవ సందర్భంగా చివరి రోజు గురువారం ముగింపు రోజున మక్కా రాజుపేట వద్ద కాళిదా స్ అఖిల జంగారాయి గ్రామ ంలో దుర్గామాత 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయం వద్ద అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మకరాజ్ పేటకు చెందిన కాళిదాస్- అఖిల కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, జీవన్, మహేష్, పడాల శ్రీనివాస్, బందెల ప్రభాకర్, వడ్ల శ్రీనివాస్, సిద్దిరెడ్డి, సాగర్ రెడ్డి, వేణు, గణేష్, సూరి, రాము, పడాల శ్యామ్ వడ్ల రాజు గ్రామ ప్రజలు. పెద్దలు దుర్గామాత భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అన్నప్రసాద కార్యక్రమానికి ముందుకు వచ్చిన వడ్ల కాళిదాస్ అఖిల కుటుంబ సభ్యులకు దుర్గామాత ఆశీస్సులు ఉండాలని వారికి గ్రామ ప్రజల తరపున ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## రిజర్వేషన్లను మతంతో ముడి పెట్టవద్దు

### : పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్



**నేటి కేసరి జగిత్యాల ( వీర్ల కిషన్ రావు )ఫిబ్రవరి 13**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ రిజర్వేషన్లను మతంతో ముడి పెడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడవద్దని సూచించారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడకుండా బీసీలకు 42 శాతం కల్పించడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి కులగణన సర్వే చేశారని తెలిపారు. కులగణనలో పాల్గొనని వారికి సీఎం రేవంత్ రెడ్డి మరో అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని తెలిపారు. పట్టభద్రులు ఒకసారి ఆలోచించి పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా: వి. నరేందర్ రెడ్డి ధర్మపురికి ఈ నెల 14న శుక్రవారం రోజున రానున్నరని తెలిపారు. ఈ సంధర్భంగా మొదట ధర్మపురిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని అనంతరం స్థానిక బ్రాహ్మణ సంఘంలో ఉదయం 10 గంటలకు గ్రాడ్యుయేట్స్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనడం జరుగుతుందనిఅన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్లో మధ్యాహ్నం 11 గంటలకు గ్రాడ్యుయేట్స్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా గ్రాడ్యుయేట్స్ అధిక సంఖ్యలో పాల్గొని సవేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు బండ శంకర్ కండ్లపల్లి మాజీ సర్పంచ్ చంద రాధా కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో మంత్రి పొంగులేటి పర్యటన



**నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 13**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచ పట్టణంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న పెద్దమ్మతల్లి ఆలయాన్ని , శివాలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. అదేవిధంగా స్థానిక ఫంక్షన్ హాల్లో జరిగిన బత్తుల అంజి సోదరుని కుమారుని వివాహానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన నవీన్ దంపతులను కేశవాపురంలోని వారి ఇంటి వద్ద ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ గాంధీ భవన్ లో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు వెళ్తూ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన టీం ఆధ్వర్యంలో మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, జారే ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 13 ,నేటికేసరి**
సీఎం సహాయనిధి ఒక వరమని యూత్ కాంగ్రెస్ నాయకుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ధర్పల్లి గ్రామంలో గురువారం కర్రెల్లా రేణుక మెంతంగారి బూదమ్మ ఇటీవల అనారోగ్యానికి గురికాగా మెదక్ ఎమ్మెల్యే సహకారంతో 29 వేల రూపాయల విలువగల చెక్కులు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి ప్రవీణ్ కుమార్ చింతకుంట ప్రవీణ్ సాకలి సురేష్ వడ్ల మహేష్ బొడ్డు గణేష్ ఎరుకల అశోక్ సాకలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

## చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**నేటి కేసరి ( భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 13**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ ఆసుపత్రిలో మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్, గర్భిణీ స్త్రీల వార్డ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపడుతున్న డయాలసిస్ సెంటర్ పనులను ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. 5 డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు పనులను పురోగతిని అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు మరియు సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో త్రీఫేస్ విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీ ఎస్ ఎం ఐ డి సి డిఈ ను ఆదేశించారు. కలెక్టర్ స్థానికులతో మాట్లాడారు వారు గిరిజనులు అధికంగా నివసించే ఈ ప్రాంతంలో డయాలసిస్ సేవలను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా స్థానికులు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో దంత వైద్యులు ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం అందించడానికి తగిన పరికరాలు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చుట్టుపక్కల గ్రామాల్లో సికి సెల్ ఎనిమియా మరియు తల సేమియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారు రక్తం మార్పిడి చేయించుకొనుటకు భద్రాచలం వెళ్లవలసి వస్తుందని, కావున రోగులకు ఇబ్బంది కలగకుండా బ్లడ్ బ్యాంకును



ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి కావలసిన సామాగ్రి కి సంబంధించిన ప్రతిపాదనలు పంపవలసిందిగా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందువలన ఎన్నికల అనంతరం ప్రతిపాదనలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డి సి హెచ్ ఓ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెంట్ సాయి వర్ధన్, డాక్టర్లు కాంత్, జగన్, డయాలసిస్ ఆపరేషన్ మేనేజర్ భాస్కర్, టి ఎస్ ఎం ఐ టి సి ఇంజనీర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో మూడు చెక్ పోస్ట్ ల ఏర్పాటు.

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 13**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇతర రాష్ట్రాలలో హైలీ పాథోజెనిక్ ఏవియన్ ఇన్ఫ్లూయెంజా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో దానిని వ్యాప్తిని నిరోధించేందుకు, ముందస్తు చర్యల్లో భాగంగా మన జిల్లాకు ఆంధ్రప్రదేశ్ మరియు చత్తీస్గడ్ రాష్ట్రాల నుండి కోళ్ల దిగుమతి అరికట్టేందుకు అశ్వరావుపేట, దమ్మపేట మండలం అల్లిపల్లి మరియు చర్ల మండలం తేగడ వద్ద పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద ముమ్మర తనిఖీలు చేసి కోళు మరియు గుడ్ల వాహనాలు వస్తుంటే వెంటనే తిరిగి వెనక్కి పంపిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పౌల్ట్రీ ఫామ్ లను నిరంతరం పర్యవేక్షించడానికి ఆర్ ఆర్ టి ( రాపిడ్ రెస్పాన్స్ టీం )బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ బృందాలలో ఒక డాక్టర్, పారవేట్ మరియు హెల్పర్ వీరు ప్రతి గ్రామంలోని పౌల్ట్రీ ఫామ్ లను నిరంతరం పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. జిల్లాలోని అన్ని పౌల్ట్రీ ఫామ్ నిర్వాహకులకు వైరస్ రాకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై తగు సూచనలు ఇప్పటికే చేసి ఉన్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా కోళ్లకు ఏదైనా సమస్య ఉంటే పశు సంవర్ధక శాఖ అధికారులు లేదా డాక్టర్ కు వెంటనే తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షునిగా ఉట్కూరి అశోక్ గౌడ్






**యాదాద్రి భువనగిరి-నేటికేసరి ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా ఉట్కురి అశోక్ గౌడ్ నియామకం చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటన పర్వ్ 2024 ఎన్నికలనిదయమావళి ఆధారంగా రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా ఉట్కూరు అశోక్ గౌడ్ నియమించారు. ఈ ఎన్నికలు జిల్లా ఎన్నికల అధికారుల సమక్షంలో నిర్వహించడం జరిగిందని ఆయన ఒక ప్రకటన తెలిపారు

# వడదెబ్బ నివారణకు ముందస్తు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి

**పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల లక్ష్యం 100శాతం పూర్తి చేయాలి.**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి.**

**వైద్యధికారులకు సమీక్షా సమావేశం లో జిల్లా కలెక్టర్ జితీష్ వి పాటిల్.**

**నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 13**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాబోయే వేసవి కాలం దృష్యా ప్రజలు వడదెబ్బబారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రతలపై ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష వి పాటిల్ సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ అద్యక్షతన జిల్లా లోని అన్ని ఆరోగ్యకేంద్రాలలో పనిచేయుచున్న వైద్యధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు , సిబ్బంది తమ తమ పరిధిలోని ఆసుపత్రులకు, పి.హెచ్.సి లకు సకాలంలో విధులకు హాజరు కావాలని సూచించారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేపించే కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని, రాబోయే వేసవి కాలంలో వచ్చే వడదెబ్బబారిన పడిన వారికి తక్షణ చికిత్సలో భాగంగా అన్ని రకాల మందులు, ఓ.ఆర్.ఎస్ అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్బిణినులను 12 వారలా లోపు ఎం.సి. హెచ్ పోర్టల్ నందు నమోదు చేయాలనీ, ఏదైనా ప్రమాదకరమైన వ్యాధులు ఉంటె గుర్తించి సకాలంలో పై స్థాయి ఆరోగ్య కేంద్రాన్ని పంపించి వైద్యం అందించాలని, మాతృ మరణాలను నియంత్రించాలి, ప్రతి ఒక్క ప్రాధమిక ఆరోగ్య కేంద్రం క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు . ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రోత్సవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు గాను అవసరమైన యంత్ర పరికరాలు, సామాగ్రి మరియు సిబ్బంది కి సంబంధించి పూర్తి నివేదికలు రేపు సాయంత్రం లోగా అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. భాస్కర్ నాయక్, డిప్యూటీ డిఎం.హెచ్.ఓ డాక్టర్ సుకృత , సీహెచ్ . ఐ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ.




ఎం.హెచ్. ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్పి చైతన్య , ఎన్.సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరున్, మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్పందన, డిప్యూటీ డెమో ఎం.డి .ఫైజ్ మొహి ఉద్దిన్ తదితరులు పాల్గొనారు.

# ఇసుక రీచ్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 13**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చింతకుంట, మొగళ్లపల్లి ఇసుక రీచ్ లను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచ్ లలో స్టాక్ రిజిస్టర్లు మరియు స్టాక్ పాయింట్ ను పరిశీలించారు. ఇసుక రీచ్ లో లోడింగ్ చేస్తున్న ట్రాక్టర్ మరియు లారీల లోడింగ్ వివరాలను అక్కడ పని చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక రీచ్ లో రోజువారీ ఎన్ని లారీలు లోడింగ్ అవుతున్నాయి అని గ్రూప్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక రిచ్ లో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు. సొసైటీ సభ్యుల పని వేళలు మరియు వే బిల్లుల తనిఖీ సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతుల్లేకుండా ఇక ఇసుక ఎవరైనా తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల్లేకుండా ఇసుక తీసుకువెళ్లకూడదన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ ఎం శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రాంగణంలో విస్తృతంగా తులసి మొక్కలు నాటాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 13**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాచలం అనుబంధ ఆలయం అయిన పర్ణశాల ఆలయమును గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణం మొత్తం ఔషధ మొక్కలు అయిన తులసి మొక్కలను విరివిగా నాటాలని, అందుకోసం దేవస్థానం వారు సూచించిన ప్రదేశమును పరిశీలించారు. స్థానిక పంచాయతీ అధికారుల సహకారంతో తులసి మొక్కలను వేయాలని, పర్ణశాల ఆలయం ప్రక్కన గల దారి మొత్తం షాపులతో క్రిక్కిరిసినందున ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తగు విధమైన ప్రణాళికను తయారు చేయవలసినదిగా, ఆలయ రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా షాపులను వేరొక చోటకు మార్చు విధంగా సరైన ప్రణాళికలు సిద్ధం చేయవలసినదిగా పంచాయతీ మరియు దేవస్థానం అధికారులకు ఆదేశించారు. ఆలయం ఎదుట విప్ప పువ్వులు అమ్ముకునే వారి వద్ద ఆగి వారి నుండి వివరాలు తెలుసుకొని కొంత విప్ప పువ్వు కొనుగోలు చేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటుగా భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి , దేవస్థాన ఈ ఈ , పంచాయతీ సెక్రెటరీ పర్ణశాల ఆలయ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు



# తేగడ మహా శివరాత్రి జాతర కరపత్రాల ఆవిష్కరణ

**నేటి కేసరి భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 13**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారి మహాశివరాత్రి జాతర కరపత్రాలను గ్రామస్తులు, ఆలయ అనువంశీకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈనెల 26, 27 తేదీల్లో మహాశివరాత్రి జాతర యల్లమందల వంశీయులు దాతల సహకారం గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరగనుంది. భద్రాచలం డివిజన్లోనే ఎంతో పేరుగాంచిన శివాలయంగా పేరు. ఇక్కడ వీరశైవులు అత్యంత వైభవంగా నారసాల సంబరం , పాగోళ్ళ (మేకులు చెప్పులు) సంబరం, వీరశైవ సంప్రదాయంలో వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. కోరిన కోరికలు తీర్చేవాడుగా ఆ వీరభద్ర స్వామిపై భక్తుల విశ్వాసం. చర్ల మండలంలోని వివిధ గ్రామాల నుంచి కొండెత్తు ప్రభలు కట్టుకొని స్వామివారికి మొక్కులు ముడుపులు చెల్లించుకోవటం ఆనవాయితీ. కరపత్రాల ఆవిష్కరణలో భూపతిరాజు త్రినాథ రాజు, దినసరపు క్రిష్ణా రెడ్డి, సంజీవ రెడ్డి, యల్లమందల శివ ప్రతాప్ , చక్రవర్తి, కుమార స్వామికంచర సతీష్, సాయి, మద్ది భాస్కర్ రెడ్డి, పేకేటీ సుబ్బారావు,మహేశ్వర్ల సతీష్ ఆలయ అర్చక నిర్వాహకులు యల్లమందల.శ్రావణ్ కుమార్, భాను ప్రకాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోగ నిరోధక వ్యవస్థ.. అపోహాలు-నిజాలు

అపోహ: విటమిన్ సి తీసుకుంటే జలుబు తగ్గుతుంది.
వాస్తవం: విటమిన్ సి రోగ నిరోధక వ్యవస్థ (ఇమ్యూనిటీ) పనితీరుకు అండగా నిలుస్తుంది. కానీ, ఆరోగ్యవంతులైన పెద్దల్లో సాధారణ జలుబును నివారించలేదని అధ్యయనాలు తెలుపుతున్నాయి. విటమిన్ సి లోపం రోగ నిరోధక వ్యవస్థను బలహీనపర్చవచ్చు కానీ, సప్లిమెంట్లు తీసుకున్నంత మాత్రాన వైరల్ ఇన్ఫెక్షన్లను అడ్డుకోలేదు. అయినప్పటికీ, కొన్ని పరిశోధనల ప్రకారం జలుబుగా ఉన్నప్పుడు రోజుకు 2 గ్రాముల విటమిన్ సి తీసుకుంటే దాని తీవ్రత 20 శాతం వరకు తగ్గించగలదు. కాబట్టి, నివారణ చర్యగా ముందుగా తీసుకునే కంటే జబ్బుగా ఉన్నప్పుడు విటమిన్ సి తీసుకుంటే మరింత ప్రభావం చూపుతుంది.
అపోహ: పరిశుభ్రత (హైజీన్) రోగ నిరోధక వ్యవస్థను బలహీన పరుస్తుంది.
వాస్తవం: మన శరీరం లోపల, శరీరంపై ఉండే సూక్ష్మజీవుల సమూహంలో మార్పులకు అలర్జీతో వచ్చే వ్యాధులు పెరగడానికి లంకె ఉంటుంది. మంచి బ్యాక్టీరియాను పోషించుకోవడం అత్యవసరం. అయితే, అతిసారం, న్యుమోనియా వంటి హానికరమైన ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకోవడానికి చేతులు కడుక్కోవడం, నాణ్యమైన ఆహారం తినడం లాంటి పరిశుభ్రతకు సంబంధించిన అలవాట్లు పాటించాల్సిందే. అలాగని అతికి పోకుండా కనీస శుభ్రత పాటించడం మాత్రం మర్చిపోకండి.
అపోహ: టీకాల కంటే సహజ రోగ నిరోధకతే మంచిది. వాస్తవం: ఇన్ఫెక్షన్ సోకిన తర్వాతనే శరీరంలో సహజ నిరోధకత అభివృద్ధి చెందుతుంది. అయితే సహజ నిరోధకత కొన్ని ఇబ్బందులతో వస్తుంది. పైగా ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి వేర్వేరుగా ఉంటుంది. అధ్యయనాల ప్రకారం టీకాలు వ్యాధుల ప్రమాదం లేకుండా బలమైన, లక్షిత రోగ నిరోధకతను అందిస్తాయి. కాబట్టి, ఇన్ఫెక్షన్ మీద ఆధారపడటం కంటే టీకాలతో సురక్షితమైన, నమ్మకమైన ఇమ్యూనిటీని సమకూర్చుకోవచ్చు. అపోహ: వయసు పెరుగుతుంటే రోగ నిరోధకత తగ్గుతుంది.వాస్తవం: రోగ నిరోధకత అన్నిసార్లూ వయసుతోపాటు తగ్గిపోదు. వయసుతోపాటు ఇమ్యూనిటీ వైఫల్యానికి కారణమయ్యే ఇమ్యునోసెనెసెన్స్ కారణంగా కొత్త ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా ప్రతిస్పందించే సామర్థ్యం తగ్గొచ్చు. కానీ, పెద్దలు పాత ఇన్ఫెక్షన్లు, టీకాల కారణంగా అభివృద్ధి చెందిన జ్ఞప్తి కణాలను (మెమరీ సెల్స్) నిలిపి ఉంచుకోగలరు. అలా ఇవి గతంలో పోరాడిన రోగ కారక క్రిములకు వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తాయి.



# కోడిగుడ్లను తింటే మంచిది..?

మనం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ నేటి ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మొదలుకొని రాత్రి తినే డిన్నర్ వరకు జంక్ ఫుడ్‌నే ఎక్కువగా తింటున్నారు. అలాగే వేళ తప్పించి భోజనం చేస్తున్నారు. రాత్రి పూట కూడా ఆలస్యంగా ఆహారం తీసుకుంటున్నారు. ఇదంతా అస్తవ్యస్తమైన జీవనశైలి కిందకు వస్తుంది. దీంతో ఆరోగ్య సమస్యలను చేజేతులా కొని తెచ్చుకుంటున్నారు. అందుకనే ఆరోగ్యవంతమైన ఆహారాలను తినాలని పోషకాహార నిపుణులతోపాటు ఆరోగ్య నిపుణులు కూడా మనకు సూచిస్తుంటారు. ఇక ఆరోగ్యవంతమైన ఆహారాల విషయానికి వస్తే కోడిగుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. ప్రోటీన్లు అధికం..రోజుకు కనీసం ఒక కోడిగుడ్డును ఉడకబెట్టి తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. కోడిగుడ్లలో ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఒక కోడిగుడ్డును తింటే మనకు సుమారుగా 6 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలకు శక్తిని, పోషణను అందిస్తాయి. దీంతో మనం చురుగ్గా ఉంటాం. ఉత్సాహంగా పనిచేస్తాం. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ రూపంలో కోడిగుడ్డును తింటే రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. ఎంత పనిచేసినా అలసిపోకుండా ఉంటారు. అలాగే కోడిగుడ్లలో కోలిన్ అనే పోషక పదార్థం సమృద్ధిగా ఉంటుంది. ఇది కణాల పనితీరుకు సహకరిస్తుంది. లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. కోలిన్ వల్ల శరీరంలో అసిటైల్ కోలిన్ ఉత్పత్తి అవుతుంది. ఇది మన మెదడు పనితీరుకు, జ్ఞాపకశక్తికి, ఏకాగ్రతకు, కండరాల పనితీరుకు ఎంతగానో సహాయ పడుతుంది. కనుక కోడిగుడ్లను తింటే మెదడును యాక్టివ్ గా ఉంచుకోవచ్చు.
కంటి చూపు మెరుగు పడుతుంది..కోడిగుడ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ముఖ్యంగా లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు గుడ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి కళ్లను సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షిస్తాయి. దీంతో కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల కంటి చూపు తగ్గడం అనే సమస్య వస్తుంది. దీన్ని కూడా రాకుండా నివారించవచ్చు. కోడిగుడ్లలో సెలీనియం అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా కోడిగుడ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

### ఎన్ని గుడ్లను తినాలి..?ఇక కోడిగుడ్లను రోజుకు ఎన్ని తినాలి..

అని చాలా మంది సందేహం వ్యక్తం చేస్తుంటారు. ఇందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. ఆరోగ్యవంతమైన వ్యక్తులు రోజుకు 1 నుంచి 2 కోడిగుడ్లను ఉడకబెట్టి తినవచ్చు. గుండె జబ్బులు ఉన్నవారు, కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు గుడ్లను తినాలి. వీరు కోడిగుడ్డు తెల్లసొన మాత్రమే తినాలి. అలాగే శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువగా చేసేవారు రోజుకు 2 నుంచి 4 కోడిగుడ్లను తినవచ్చు. ఇలా కోడిగుడ్లను తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

## రోజూ పాలను అసలు ఏ సమయంలో తాగాలి..?



పాలలో మన శరీరానికి ఉపయోగపడే దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. ఒక్క విటమిన్ సి తప్ప పాలలో అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. ఈ క్రమంలోనే రోజూ ఒక గ్లాస్ పాలను తాగితే శరీరానికి కావల్సిన పోషకాలు అన్నింటినీ పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పాలను తాగితే అందులో ఉండ క్యాల్షియం మన ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. పాల ద్వారా మనకు సహజసిద్ధంగా క్యాల్షియం లభిస్తుంది. ఇక ప్రస్తుతం చాలా మంది విటమిన్ డి లోపం బారిన పడుతున్నారు. అలాంటి వారు రోజూ పాలను తాగితే ఈ విటమిన్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా ఉండడమే కాదు, శరీర రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది.
ఎముకల దృఢత్వానికి.. పాలలో ఉండే ఫాస్ఫరస్ ఎముకలు బలంగా మారేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. కొవ్వు తీసిన పాలను సేవించడం వల్ల గుండె పోటు, టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది. అలాగే పాలను తాగితే హైబీపీ కంట్రోల్ అవుతుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. కండరాల పెరుగుదలకు అవసరం అయ్యే అనేక పోషకాలు పాలలో ఉంటాయి. పాలలో ఉండే ప్రోటీన్లు కండరాలను నిర్మించేందుకు, కండరాల మరమ్మత్తులకు సహాయ పడతాయి. వ్యాయామం చేసిన తరువాత పాలను తాగితే కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. అలాగే కండరాలు నిర్మాణమవుతాయి.
గుండె ఆరోగ్యానికి.. పాలలో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. అలాగే కండరాల కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో రాత్రి పూట పిక్కలు పట్టుకుపోవడం వంటి సమస్యలు ఉండవు. అలాగే నాడీ మండల వ్యవస్థ కూడా చురుగ్గా పనిచేస్తుంది. పాలలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కండరాలను నిర్మాణం చేయడంతోపాటు కండరాల దృఢత్వానికి పనిచేస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. పాలలో ఉండే రైబోఫ్లేవిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పగలకుండా చూస్తుంది. ఇలా పాలను తాగడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. అయితే పాలను ఏ సమయంలో తాగాలి అని చాలా మంది సందేహిస్తుంటారు. అందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.
ఏ సమయంలో తాగాలి..పాలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం తాగవచ్చు. లేదా రాత్రి నిద్రకు ముందు తాగవచ్చు. నిద్రలేమి సమస్య ఉన్నవారు రాత్రి నిద్రకు ముందు పాలను తాగాలి. ఇక మిగిలిన ఎవరైనా సరే ఉదయం తాగితే మంచిది. దీంతో శరీరానికి కావల్సిన పోషకాలు ఉదయమే లభిస్తాయి. ఉదయం వ్యాయామం చేసిన అనంతరం పాలను తాగవచ్చు. లేదా బ్రేక్‌ఫాస్ట్ చేసిన అనంతరం పాలను తాగవచ్చు. ఇలా పాలను తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ముఖ్యంగా పాలలో ఉండే పోషకాలన్నింటినీ పొందవచ్చు. దీంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇమ్యూనిటీ పెరిగి అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి రోజూ పాలను తాగితే ఆరోగ్యంగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### ఏ పాలు మంచివి?

పాలు.. అద్భుతమైన పౌష్టికాహారం. చిన్నప్పటి నుంచీ తాగుతూనే ఉంటాం. ఎక్కువగా ఆవు, గేదె, మేక పాలను తీసుకుంటాం. అయితే, వీటిలో ఏ పాలు మంచివి? అనేవిషయంలో ఇప్పటికీ అయోమయమే! ఈ విషయంపై ఆయుర్వేద నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. ఏ పాలలో ఎలాంటి పోషకాలు ఉంటాయో.. ఆరోగ్యానికి ఎలాంటి మేలు చేస్తాయో వివరిస్తున్నారు.
శిశువుకు తల్లి పాలే ఉత్తమం. ఆ తర్వాతి స్థానం ఆవు పాలదేనని చెబుతున్నారు ఆయుర్వేద వైద్యులు. కొవ్వు తక్కువగా ఉండే ఆవుపాలు.. జీర్ణక్రియకు మంచివి. నవజాత శిశువులకూ ఇట్టే జీర్ణమవుతాయి. గేదె పాలలో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. దాంతో అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందుకే, చిన్నారులకు ఆవుపాలు తాగించడమే మంచిది. ఆవు పాల తర్వాత ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు అందించేవి.. మేక పాలు. ఇందులో యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి.శరీరంలోని వాపును తగ్గించడంలో సహాయపడుతాయి. మేక పాలు తాగడం వల్ల టీబీ, డెంగ్యూ, కొన్నిరకాల పేగు వ్యాధుల నుంచీ ఉపశమనం లభిస్తుంది. మేక పాలు శరీరంలో సంతోషకరమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. కీళ్లనొప్పులతోపాటు ఆర్థరైటిస్ నొప్పుల నుంచీ బయటపడేస్తాయి. ఇక కొవ్వు అధికంగా ఉండే గేదె పాలు.. శరీర ఎదుగుదలకు, శరీరంలో మాంసం, కొవ్వు అభివృద్ధికి మేలు చేస్తాయి. శరీర బలాన్ని పెంచుతాయి.

## రాత్రి పూట ఈ ఆహారాలను తినండి..
### పడుకున్న వెంటనే గాఢంగా నిద్ర పట్టేస్తుంది..




ప్రస్తుత తరుణంలో చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. నిత్యం అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కోవడంతోపాటు ఆలస్యంగా భోజనం చేయడం, మెడిసిన్లను వాడడం వంటి కారణాల వల్ల చాలా మందికి సరిగ్గా నిద్ర పట్టడం లేదు. దీంతో రాత్రి పూట ఆలస్యంగా నిద్రపోతున్నారు. ఉదయం కూడా ఆలస్యంగా నిద్ర లేస్తున్నారు. అయితే కొన్ని రకాల ఆహారాలను రోజూ రాత్రి భోజనం అనంతరం తీసుకున్నట్లయితే దాంతో మైండ్ రిలాక్స్ అవడమే కాకుండా పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారని, నిద్ర కూడా చక్కగా పడుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నిద్ర బాగా పట్టాలంటే అందుకు ట్యాబ్లెట్లను వాడాల్సిన పనిలేదు, మద్యం సేవించాల్సిన అవసరం అసలే లేదు. పలు ఆహారాలను రోజూ రాత్రి పూట తీసుకుంటే చాలని అంటున్నారు. ఇక ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.కివి పండ్లు..రోజూ రాత్రి భోజనం చేసిన అనంతరం కివి పండ్లను తింటే మైండ్ రిలాక్స్ అవుతుంది. గాఢ నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే నిద్రలోకి జారుకుంటారు. కివి పండును తినడం వల్ల మన శరీరంలో సెరొటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది హ్యాపీ హార్మోన్. కనుక మన మూడ్ మారుతుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో నిద్ర గాఢంగా వచ్చేస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం రాత్రి పూట భోజనం చేసిన తరువాత కివిని నాలుగు వారాల పాటు తిన్న పేషెంట్లలో నిద్ర బాగా పట్టిందట. కివి పండ్లను తినని వారిలో నిద్ర సరిగ్గా పట్టలేదట. అలాగే కివి పండ్లను తిన్నవారు రాత్రి పూట నిద్ర లేచే సంఖ్య కూడా తగ్గిందని సైంటిస్టులు చెబుతున్నారు. కివి పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు నిద్ర బాగా వచ్చేలా చేస్తాయని అంటున్నారు. కనుక రోజూ రాత్రి భోజనం అనంతరం ఒక కివి పండును తింటుంటే గాఢ నిద్రలోకి జారుకోవచ్చు.

**గుమ్మడికాయ విత్తనాలు..**

గుమ్మడికాయ విత్తనాలను తింటున్నా కూడా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. గుమ్మడికాయ విత్తనాల్లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ విత్తనాలను తింటే శరీరంలో మెగ్నిషియం శాతం పెరుగుతుంది. ఇది నిద్రను ప్రోత్సహిస్తుంది. దీంతో పడుకున్న వెంటనే గాఢంగా నిద్ర పడుతుంది. గుమ్మడికాయ విత్తనాలను తినడం వల్ల శరీరానికి మెగ్నిషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది గాబా అనే ఒక న్యూరో ట్రాన్స్‌మిటర్‌ను యాక్టివేట్ చేస్తుంది. దీంతో నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. దీని వల్ల నిద్ర వస్తుంది. పడుకున్న వెంటనే నిద్రలోకి జారుకుంటారు. కనుక రోజూ రాత్రి గుమ్మడికాయ విత్తనాలను తింటే మంచిది. ఉదయం వీటిని నానబెట్టి అదే రోజు రాత్రి వీటిని తింటే మేలు జరుగుతుంది.

# పెసలను ఉడకబెట్టి తింటే ఇన్ని లాభాలా..




మనకు తినేందుకు ఎన్నో రకాల ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది మాత్రం జంక్ ఫుడ్‌నే తింటున్నారు. సాయంత్రం అయిందంటే చాలు బేకరీలలో ఐటమ్స్ లేదా బజ్జీలు, పునుగులు వంటి చిరు తిండ్లను తింటున్నారు. వీటి వల్ల తాత్కాలికంగా మనకు జిహ్వా చాపల్యం అయితే తీరుతుంది. కానీ ఇవి మన ఆరోగ్యానికి ఏమాత్రం మేలు చేయవు సరికదా.. అనారోగ్య సమస్యలనే కలిగిస్తాయి. దురదృష్టవశాత్తూ చాలా మంది అనారోగ్య కరమైన ఆహారాలనే రోజూ తింటున్నారు. అయితే సాయంత్రం సమయంలో అలాంటి జంక్ ఫుడ్స్‌కు బదులుగా ఆరోగ్యకరమైన స్నాక్స్ తింటే దీంతో ఆరోగ్యానికి ఆరోగ్యం, పోషకాలకు పోషకాలు రెండూ లభిస్తాయి. ఇక ఈ రెండింటినీ అందించే ఆహారాల్లో పెసలు చాలా ముఖ్యమైనవని చెప్పవచ్చు. పెసలను రోజూ మొలకెత్తించి తినవచ్చు. లేదా ఉడకబెట్టి తినవచ్చు. ఎలా తిన్నా సరే పెసల వల్ల మనకు అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.
అధిక బరువు తగ్గేందుకు..పెసలను రోజూ తినడం వల్ల బరువు తగ్గవచ్చు. వీటిల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ప్రోటీన్లు, ఫైబర్, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కొవ్వును కరిగిస్తాయి. దీంతో అధిక బరువు తగ్గుతారు. పెసలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. పెసలలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదపడుతుంది. పెసలను తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గిపోతాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ పెసలను ఉడకబెట్టి తింటే ఎంతో ఫలితం ఉంటుంది. రక్త నాళాల్లో ఉండే కొవ్వు కడిగేసినట్లు క్లీన్ అవుతుంది. దీంతో గుండె పనితీరు మెరుగు పడి ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.
జీర్ణ సమస్యలకు..పెసలను రోజూ తినడం వల్ల జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి సమస్య ఉండదు. అలాగే మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్, అసిడిటీ సమస్యలు తగ్గుతాయి. పెసలలో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పెసలను తింటే శరీరానికి పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. దీంతో హైబీపీ సమస్య నుంచి బయట పడవచ్చు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.
క్యాన్సర్, గుండె పోటు రాకుండా..పెసలలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటుంటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. పెసలను రోజూ తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గడంతోపాటు డయాబెటిస్ లేని వారికి అది వచ్చే రిస్క్ తగ్గుతుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వీటిని తింటే గర్భంతో ఉన్న మహిళలకు ఎంతో మేలు జరుగుతుంది. బిడ్డకు కావల్సిన పోషకాలు లభిస్తాయి. ఇవి శిశువు ఎదుగుదలకు దోహదం చేస్తాయి. పెసలను తినడం వల్ల లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇలా పెసలను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# బాలకృష్ణతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు..

మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది జబల్ పూర్ సుందరి ప్రగ్యా జైస్వాల్ (%ూత్యీఖస్త్రఋ జీఖఅంఖశ్రీ%) . ఆ తర్వాత వరుణ్ తేజ్‌తో నటించిన కంచె సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటించిన లెజెండ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇటీవలే మరోసారి బాలకృష్ణతో కలిసి డాకుమహారాజ్‌లో మెరిసింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్ తెచ్చుకుంది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో సీనియర్ హీరో బాలకృష్ణతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడం, నటీనటుల మధ్య ఏజ్ గ్యాప్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది ప్రగ్యా జైస్వాల్. ఆయన ఒక లెజెండ్, బాలకృష్ణ పేరు చెప్పగానే నాకు పాజిటివిటీ అనే పదం గుర్తొస్తుంది. ఆయన దగ్గర నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. బాలకృష్ణ అందరినీ ఒకేలా గౌరవిస్తారు.. చాలా మంచి మనిషి. పాత్రకు తగ్గట్టుగా యాక్టర్లను సెలెక్ట్ చేస్తారు తప్ప వారి వయస్సును చూసి సినిమా అవకాశాలివ్వరంది. నా పాత్రకు వందశాతం న్యాయం చేశానా..? లేదా అనేదే ఆలోచిస్తాను. నా దృష్టిలో వయస్సు అనేది అసలు సమస్యే కాదు. అఖండలో మా ఇద్దరినీ స్క్రీన్‌పై చూసి షాకయ్యానంటూ చెప్పుకొచ్చింది. డాకు మహారాజ్ థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి అంతా నన్ను డాకు మహారాణి అని పిలుస్తున్నారు. ఆ పాత్రకు ప్రేక్షకులు అంతలా కనెక్ట్ అయ్యారు. ఒక నటిగా ఇది నాకెంతో సంతృప్తినిచ్చే విషయమంది ప్రగ్యా జైస్వాల్. ఈ భామ బాలకృష్ణతో మరోసారి అఖండ 2 సినిమాలో కూడా నటిస్తోంది.



# స్క్రిప్ట్ డిస్కషన్స్ కోసం..

చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నాడు టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్. ఈ మెగా యాక్టర్ మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వీటీ15 (15) సినిమాను ప్రకటించాడని తెలిసిందే. రీసెంట్‌గా వరుణ్ తేజ్‌కు పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ వీటీ15 ఫస్ట్ లుక్ షేర్ చేయగా వైరల్ అవుతోంది. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి ఫొటోల రూపంలో బయటకు వచ్చింది.ప్రీ ప్రొడక్షన్ పనులు జెట్ స్పీడ్‌లో కొనసాగుతున్నాయి. వరుణ్ తేజ్ అండ్ మేర్లపాక టీం స్క్రిప్ట్ డిస్కషన్స్‌లో ఉంది. ఇంతకీ మరి వరుణ్ తేజ్ టీం ఎక్కడికెళ్లిందో తెలుసా..?. వీటీ 15 టీం ప్రస్తుతం వియత్నాంలో ఉంది. కథా చర్చలతోపాటు లొకేషన్ల వేట కూడా పూర్తి చేసిందని ఇన్ సైడ్ టాక్. అంతేకాదు మార్చి మొదటి వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానుందని ఇన్‌సైడ్ టాక్.వీటీ 15 ఫస్ట్ లుక్‌లో డ్రాగన్ డిజైన్ ఉన్న జాడిపై కోడ్ లాంగ్వేజ్‌తో ఉన్న క్లాత్ మంటలు అంటుకొని అనుమానాస్పదంగా కనిపిస్తుంది. సస్పెన్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో సినిమా ఉండబోతుందని ఫస్ట్ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. పోస్టర్‌లో వేట హాస్యాస్పదంగా మారితే అంటూ రాసిన క్యాప్షన్ ఆసక్తిని పెంచేస్తుంది. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మేర్లపాక. ఈ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలతోపాటు క్యూరియాసిటీ పెరిగిపోతుంది. నటీనటులు, షూటింగ్, రిలీజ్ అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నారు మేకర్స్.

# వారి ఫొటోలు తీయొద్దు..

## సైఫ్‌పై దాడి వేళ మీడియాకు కరీనా కీలక విజ్ఞప్తి



బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి ఘటన నేపథ్యంలో మీడియాకు సైఫ్ భార్య, స్టార్ నటి కరీనా కపూర్ కీలక విజ్ఞప్తి చేశారు. తమ పిల్లల ఫొటోలు, వీడియోలు తీయొద్దంటూ ఫొటో గ్రాఫర్లను కోరారు. కరీనా కపూర్ పీఆర్ టీమ్ మంగళవారం ముంబైలో ఫొటోగ్రాఫర్లతో సమావేశమయ్యారు.సైఫ్ - కరీనా కపూర్ పిల్లలు తైమూర్ అలీ ఖాన్, జహంగీర్ (జెహ్) అలీ ఖాన్‌ల ఫొటోలను తీయొద్దని కోరారు. స్కూల్‌కు వెళ్తున్న సమయంలో, బర్త్‌డే వేడుకల్లో, క్రీడా కేంద్రాల్లో ఇలా ఎక్కడ కనిపించినా వారి ఫొటోలు తీయొద్దని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కరీనా, సైఫ్ అలీ ఖాన్ ఫొటోల కోసం కూడా వారి ఇంటి ముందు గుమిగూడొద్దని కోరింది. ఏదైనా మూవీ ఫంక్షన్‌లలో వారి ఫొటోలను తీసుకోవచ్చని పీఆర్ టీమ్ సూచించింది.సైఫ్ అలీఖాన్‌పై ఈ నెల 16న దాడిన జరిగిన విషయం తెలిసిందే. బాంద్రాలోని నటుడి నివాసంలో చోరీకి వచ్చిన దుండగుడు సైఫ్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో నటుడిని కుటుంబ సభ్యులు లీలావతి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడ వైద్యులు సైఫ్‌కు శస్త్ర చికిత్స చేశారు. ఇటీవలే డిశ్చార్జ్ అయిన సైఫ్.. ప్రస్తుతం కోలుకుంటున్నారు. మరోవైపు ఈ దాడి ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.


# తండేల్‌కు సాయి పల్లవి మ్యాజిక్




సాయి పల్లవి (%ూఖఱ ౖూఖశ్రీశ్రీఖజఱ%).. కుర్రకారులో ఈ పేరుకు ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'ఫిదా' చిత్రంతో నాయికగా పరిచయమైన ఈ అందాల తార తొలిచిత్రంతోనే యువ ప్రేక్షకులను ఆకట్టుకుంది. భానుమతి ఒక్కటే పీస్, హైబ్రీడ్ పిల్ల అంటూ తొలిచిత్రంలో సందడి చేసిన సాయి పల్లవి.. మొదటి సినిమాతోనే వచ్చిన క్రేజ్‌ను ఎప్పుడూ క్యాష్ చేసుకోవాలనుకోలేదు. సినిమాల విషయంలో చాలా సెలెక్టివ్‌గా తన మనసుకు నచ్చిన కథలనే చేసుకుంటూ వెళుతుంది.

అందుకే ఈ కథానాయికకు తెలుగు నాట కూడా ఇంత క్రేజ్, నానితో నటించిన ఏమ్‌సీఏ, ఇటీవల వచ్చిన 'అమరన్' చిత్ర విజయాల్లో సాయి పల్లవి మ్యాజిక్ వర్కవుట్ అయ్యిందనే చెప్పాలి. ముఖ్యంగా 'అమరన్' చిత్రానికి ఎటువంటి పబ్లిసిటి లేకపోయినా, కేవలం సాయి పల్లవి క్రేజ్‌తోనే ఆ చిత్రం తమిళంలో కంటే తెలుగులోనే ఎక్కువ వసూళ్లను సాధించింది.ఇక తాజాగా ఈ క్రేజీ నాయిక నటిస్తున్న చిత్రం 'తండేల్'. నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకుడు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి ఈ రోజు బజ్ రావడానికి సాయి పల్లవి కూడా ఓ ముఖ్య కారణం. తెలుగులో ఆమెకున్న క్రేజ్ ఖచ్చితంగా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. మంగళవారం విడుదలైన ఈ చిత్రం ట్రైలర్‌లో నాగచైతన్య, సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ కూడా చూడ ముచ్చటగా ఉంది. ట్రైలర్ కూడా ఆసక్తికరంగా ఉంది. ఇక సాయి పల్లవి మ్యాజిక్ ఈ చిత్రానికి ఎలాగు ఉంది. కాబట్టి తప్పకుండా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధిస్తుందని, సాయి పల్లవి ఛరిష్మా, మ్యాజిక్ ఈ చిత్రానికి ప్లస్ అవుతుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

# బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సైఫ్ అలీఖాన్ కొడుకు..





బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇబ్రహీం బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్. సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు. 12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రొడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహింద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయబోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహార్ రాసుకొచ్చాడు.


విలేకరులు కావలెను.

నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న, నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

నేటికేసరి
NETI KESARI TELUGU DAILY తెలుగు దినపత్రిక

జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్
సెల్: 9849128915

Office Address: H.No. 1-1-562/1, Gandhi Nagar, Hyderabad - 20



NETI KESARI JATHIYA PATRIKA: Printer, Publisher and Owned by VAMSEE KESARI , Published from: H.No. 1-1-508/1/A, Gandhi Nagar, Mushirabad,Hyderabad-20,Telanagana State.
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S, Editor: VAMSEE KESARI ,RNI NO: TSTEL/2009/34268 Call: 7093220262. kesarivamsee97@gmail.com